

# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 10 - జూలై - 2025 : పేజీలు 12


## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయండి



**కొత్తచెరువు జూలై, 9 మనం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలను అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని అన్నారు. బుధవారం కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విలేకరుల సమావేశం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌టీఎస్‌చేతన్ మాట్లాడుతూ కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన

మిగతా 2లో

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత



**పుట్టపర్తి జూలై 9 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువుకు నేడు అనగా గురువారం 10 న మెగా పేరెంట్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కొత్త చెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో బుధవారం బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సత్యసాయి విమానాశ్రయం నుండి కొత్తచెరువు పట్టణంలో ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించే రూట్ రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , జూనియర్ కళాశాల బాలుర, బాలికల

మిగతా 2లో



## రెవెన్యూ, రిజిస్ట్రేషన్...

# అధికారుల లక్కీ నెం.138ఏ

గుత్తి మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిరుపేదల భూములనే లక్ష్యంగా చేసుకొని కారుచౌకగా కొనుగోలు చేస్తున్నారు. బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకుని వారికి ప్రభుత్వం అందించిన భూములను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి అడ్డదారిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటున్న రిజిస్ట్రేషన్, రెవిన్యూ శాఖల అధికారులు బడా బాబులకు అనుకూలంగా రికార్డులను తారుమారు చేస్తున్నారు. అనంతరం చౌకగా కొనుగోలు చేసిన భూములను రియల్టర్లు కోట్ల రూపాయలకు విక్రయించుకుంటున్నారు. గుత్తి మండలం కరిడికొండ రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 138 ఏ ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది .



- సబ్ రిజిస్టర్, తహసిల్దార్‌కు కాసులు కురిపించిన నిషేధిత భూమి
- పేదల భూమిని కారు చౌకగా కొట్టేసిన రియల్టర్లు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల సహకారానికి రిటర్న్ గిఫ్ట్‌గా విలువైన కానుకలు

**అనంతపురం జూలై 9 మనం న్యూస్ :** గుత్తి మండలం కరిడికొండ రెవిన్యూ లోని సర్వే నెంబరు 138 ఏ, నిషేధిత భూమి అధికారులకు కాసులు కురిపిస్తుంది. ఈ ఐదు ఎకరాల భూమిని దాదాపు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం బలహీన వర్గానికి చెందిన నిరుపేద నారాయణమ్మకు పంపిణీ చేసింది. గుత్తి పట్టణానికి సమీపంలో ఉన్న ఈ భూమి కోట్ల రూపాయల విలువ చేస్తుంది. నారాయణమ్మ అనంతరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె కుమారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సి.గోపాల్, సత్యనారాయణ ఆ భూమిని చౌకగా కొనుగోలు చేశారు. పేదలకు పంపిణీ చేసిన ఈ భూమిని విక్రయించకూడదు, కొనుగోలు చేయకూడదు అని నిబంధనలు ఉన్న సి.గోపాల్, సత్యనారాయణ జాయింట్‌గా కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన అనంతరం ఈ భూమిని గత సబ్ రిజిస్టర్ గురునాథ్ రిజిస్ట్రేషన్ చేయడం గమనార్హం. నిబంధనలు అతిక్రమించి రిజిస్ట్రేషన్ చేసినందుకు అప్పటి సబ్ రిజిస్టర్ గురునాథకు

మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి.. వినాశనం సృష్టించారు



- కనుకనే 11 సీట్లకే పరిమితం చేశారు
- ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండూ అందిస్తున్నాం
- పూలకుంటలో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభం

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే.. అంతటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో బుధవారం ఆమె పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతపై పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది.

**అనంతపురం జులై 09 మనం న్యూస్ ప్రతినిధి :** ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలో అన్నిచోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను ఆమె సందర్శించారు. బీసీకాలనీలో సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యే సునీతకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయకుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు ఆరోపించారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడారు. వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో టిడిపి నాయకుడు అక్కుల రెడ్డి మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. అనంతరం

మిగతా 2లో



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం చంద్రబాబు

- బంగారుపాళ్యంలో వైసీపీ కార్యకర్తలపై లాఠీచార్జి అమానుషం
- వైఎస్‌జగన్ ప్రజల్లోకి రాకూడదన్న లక్ష్యంతోనే వివాదాలు
- ఎన్ని ఆంక్షలు పెట్టినా ప్రజల పక్షాన నిలుస్తాం
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి

మిగతా 2లో



**అనంతపురం, జూలై 09 మనంన్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయండి

మెగాపేరెంట్‌టీచర్‌మీట్‌కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు పాల్గొంటారని అన్నారు. సదరు కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా చేయడం జరిగిందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదయం శ్రీ సత్య సాయి ఎయిర్పోర్టు నకు వస్తారని, అక్కడినుండి రోడ్డు మార్గాన కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోచేరుకొనిమెగాపేరెంటటీచర్‌మీట్‌కార్యక్రమంలో పాల్గొంటార న్నారు.అనంతరంప్రభుత్వబాలికలపాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , జిల్లా అధికారులు పాల్గొన్నారు

## రెవెన్యూ, రిజిస్ట్రేషన్... అధికారుల లక్కీ నెం.138ఏ

పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టినట్లు సమాచారం. ముడుపులతో పాటు ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులు విలువైన కానుకలు కూడా రెవిన్యూ అధికారులకు అందించినట్లు తెలిసింది. అనంతరం ఈ భూమిపై ఇటీవల బదిలీ అయిన తాసిల్దార్ ఓబులేసు దృష్టికి ఫిర్యాదులు వచ్చాయి. ఈ భూమిని తిరిగి నిరుపేద లబ్ధిదారులకే వెనక్కు ఇప్పించాల్సిన తాసిల్దార్ ఓబులేసు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోపాల్, సత్యనారాయణకు అనుకూలంగా వ్యవహరించాడు. వారికి నోటీసులు అందించి కోర్టుకు వెళ్లవలసిందిగా సలహా ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోపాల్, సత్యనారాయణకు లబ్ధి చేకూర్చినందుకు తహసిల్దార్ ఓబులేసుకు పెద్ద ఎత్తున ముడుపులు, విలువైన కానుకలు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమిపై ప్రస్తుతం గోపాల్, సత్యనారాయణ తప్పుడు రిజిస్ట్రేషన్ ద్వారా హక్కులు పొందినప్పటికీ తాసిల్దార్ వాటిపై చర్యలు తీసుకోకపోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. ఇదిలా ఉండగా గుత్తి పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు సి.గోపాల్, సత్యనారాయణ ఇలాంటి విలువైన భూములను కారు చౌకగా కొనుగోలు చేసి, అధికారుల సహకారంతో కోట్ల రూపాయలకు తిరిగి విక్రయిస్తున్నట్లు తెలిసింది. జిల్లా అధికారులు గత సబ్ రిజిస్టర్ గుర్నాథ్, గత తహసిల్దార్ ఓబులేసు పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి.. వినాశనం సృష్టించారు

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్, చియ్యేడు సాయినాథ్ రెడ్డి తదితరుల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వసతుల గురించి కూడా పట్టించుకోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను కూడా ఆపేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిందన్నారు. ఏడాది కాలంలోనే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలుజరిగాయన్నారు.ఇంకాకొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తమవుతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.





# విదేశీ వైద్యవిద్య గ్రాడ్యుయేట్లను ఆదుకోండి

### హెూంగార్డుల జీతాల పెంపుకు చర్యలు తీసుకోండి - సీఎం చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వినతి



**అనంతపురం జులై 09 మనంన్యూస్‌ప్రతినిధి :** విదేశీ వైద్య విద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ బుధవారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన రామకృష్ణ విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని సీఎంను కోరారు. వైద్యవిద్యలో విదేశాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఏపీకి చెందిన విద్యార్థులకు ఏపీ వైద్య మండలిశాశ్వతరిజిస్ట్రేషన్‌నిరాకరిస్తోంద న్నారు.ఈ నిబంధనను సవరించేలా చూడాలని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు. వైద్య నిపుణుల కొరత ఉన్న ప్రస్తుత తరుణంలో ఏపీఎంసీ నిబంధనల్ని మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ లాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ నిబంధనల్ని సవరించారనితెలిపారు. హెూంగార్డుల సమస్యలపై కూడా రామకృష్ణ వినతిపత్రం అందించారు. వారి జీతాల పెంపుదలతో పాటు పోలీస్ ఎంపికలో కోటా అమలు, ఏపీ, తెలంగాణలో స్థానికత కలిగిన హెూంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే, పోలీస్ అధికారులు, మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని వెళ్లాలన్నారు. సీఎం కార్యక్రమంలో, విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటారన్నారు.ఫుడ్ కోర్ట్ ,వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ప్రాంతాలలో ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించా లన్నారు. సీఎం పర్యటన కార్యక్రమం ముగిసి తిరిగి వెళ్లే వరకు వారికి కేటాయించిన విధులలో ఉండాలన్నారు. అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేసే విధంగా చూడాలని ఎస్పీ అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో, అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, ఇలియాజ్ అహ్మద్, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, శివన్నారాయణ స్వామి కె.వి మహేష్, హేమంత్ కుమార్, మహబూబ్ బాషా, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సిఐలు , ఏ ఆర్ రైలు లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. పుట్టపర్తి విమానాశ్రయం నుండి కొత్తచెరువు వరకు ఎస్పీ తో పాటు ,సీఎం భద్రత సిబ్బంది కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం చంద్రబాబు

మామిడి రైతుల కష్టాలు తెలుసు కునేందుకు బుధవారం బంగారుపాళ్యం మార్కెట్‌కు వైసీపీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌కు ఉన్న బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ధాన్యం రైతులు, పొగాకు రైతులు, మిర్చి రైతులు.. తాజాగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక అల్లాడిపోతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో మామిడి రైతులతో మాట్లాడేందుకు వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వెళ్తే వైసీపీ కార్యకర్తలు, రైతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. వైసిపి శ్రేణులపై జరిగిన లాఠీచార్జ్‌ను తాము ఖండిస్తున్నామన్నారు. పక్కా ప్లాన్‌తోనే ప్రభుత్వం, పోలీసులు జగన్ పర్యటనల్లో వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. వైఎస్ జగన్ వస్తున్నారని తెలియగానే రైతులు, వైసీపీ నాయకులను బెదిరించారని..నోటీసులు జారీ చేశారన్నారు. సాక్షాత్తూ ఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి జగన్‌ను కలిస్తే రౌడీషీట్లు తెరుస్తామంటూ బెదిరించడం చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి రాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కావాలని వివాదాలు సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎవరూ ప్రశ్నించకూడదన్న ధోరణిలో చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్ని ఆంక్షలు విధించినా, ఎంత మందిపై కేసులు పెట్టినా ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలిచి పోరాటం చేస్తుందన్నారు.

## బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం దుర్మార్గం




**డి. హీరెహాల్ జూలై 9 మనంన్యూస్ :** దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూడడం చాలా దుర్మార్గమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.లోకేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను కుదిరించి కార్మికులకు ఉన్నటువంటి హక్కులను కాల రాయాలని చూస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బుధవారం కార్మిక హక్కుల పరిరక్షణకై కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా డి. హీరేహాల్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశ, శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు కలిసి స్థానిక హై స్కూల్ నుండి ర్యాలీ ప్రధాన వీధుల నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించామన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలనుశించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టి అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద అరగంట పాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల యొక్క సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, కార్పొరేట్ల సేవలో తేలియాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందని అందులో భాగంగానే మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని , ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు ప్రమాదకరమని కావున తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీం వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం స్పందించి అనేక సంవత్సరాలుగా కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను కుదింపును ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ గోవిందమ్మ, అనురాధ, లలిత రూప తదితర అంగన్వాడి కార్యకర్తలు ,శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు, జ్యోతి, నాగమ్మ, ఈశ్వరమ్మ, చంద్రకళ తదితర ఆశ కార్యకర్తలు, ఈ సమ్మెకు మద్దతుగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వృద్ధుల పాలిట ఆపద్బాంధవుడిలా సేవలందిస్తున్న బైరాక వృద్ధాశ్రమం

■ రియల్ ఎస్టేట్ కన్నుబడిన బై రాక వృద్ధాశ్రమం ■ ఉన్నఫలంగా ఖాళీ చేయించాలని అధికారులకు ఒత్తిడీలు ■ అమాత్య ఒకసారి ఇటువైపు చూడరు వృద్ధుల గోడు వినరు




**కూడేరు జూలై 9( మనం న్యూస్):** మండల పరిధిలోని గోటుకూరు గ్రామం కుడేరు మండలం నుంచి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది గోటుకూరు గ్రామం పేరు ఎవరైనా తెలియదంటారేమో కానీ ఆ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నటువంటి బైరాక వృద్ధాశ్రమం అంటే జిల్లా వ్యాప్తంగా తెలియని వారు ఉండరు.ఎందుకంటే జీవిత పరమాంకంలో ఎండుటాకు దశలో తమ శరీరంపై ప్రభుత్వం కోల్పోయి నవ మాసాలు పెంచి పోషించిన కొడుకు కూతుళ్లు వాళ్లను చూడలేక రోడ్డుపైన బస్టాండ్ల మీదను వదలి వెళితే నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా ముందుకు వస్తూ బైరాకాశ్రమం వృద్ధుల పాలిట ఆశాజ్యోతి గా మారింది గత 16 సంవత్సరములుగా ఎంతోమంది వృద్ధులకు సేవ చేస్తూ అనాధలుగా మారిన వృద్ధులకు అన్ని తామై తమకు అన్ని రకాలుగా ఆహారం వసతి కల్పిస్తూ ఆత్మీయ అనురాగాలను పంచుతూ ఆఖరికి వారు కాలం చెల్లిన వారు కర్మకాండలు కూడా అక్కడే చేస్తారు ఇలాంటి ఆశ్రమానికి ఈరోజు మనం న్యూస్ వెళ్లి అక్కడ ఉన్నటువంటి వృద్ధులను కలిసింది వారు చెప్పే మాటలను విని కళ్ళలో నుంచి నీళ్లు దిగాయి అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం రాయదుర్గం గుంతకల్ హిందూపూర్ పరిసర ప్రాంతాల నుంచి ఎంతోమంది వృద్ధులు తమ కొడుకులు కూతుర్లు విద్యుత్ శాఖలో పనిచేస్తున్నప్పటికీ బ్యాంకు ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ తమను చూడలేక ఆఖరి వయసులో తమను ఇక్కడ చేర్చారని కన్నీళ్లు పర్యంతమయ్యారు ఎప్పుడైనా చూడడానికి తమ కొడుకులు వస్తారా అన్న ప్రశ్నకు చేర్చింది మొదలు ఇంతవరకు వారి జాడనే లేదు పోనీ వారి కొడుకు కూతుర్ల దగ్గరకు వెళ్లే ఆలోచన రాలేదా అన్న మీడియా అడిగిన ప్రశ్నకు మాకు బైరాక ఆశ్రమమే బాగుంది అన్ని రకాల ప్రేమను పంచుతూ మా జీవితకాలం ఇక్కడే జీవిస్తామని కన్నీటి పర్యంతమయ్యారు ఇంతమంది వృద్ధుల పాలిట ఆశాజ్యోతిగా మిగిలినటు వంటి బై రాక వృద్ధాశ్రమం కు నేడు రియల్ ఎస్టేట్ మహమ్మారి ఒక్కసారిగా ఈ ఆశ్రమం మీద కన్ను పడింది



కారణం మణిపాల్ స్కూల్ ప్రాంతమంతా ఫోర్ వే రోడ్డులు మంజూరు కావడంతో ఒక్కసారిగా అక్కడ ఉన్నటువంటి కూటమి ప్రభుత్వ నాయకుల దృష్టి పడింది ఎలాగైనా సరే ఈ యొక్క ఆశ్రమంను ఖాళీ చేయించి కబ్జా చేయించి స్థలాలు అమ్ముకొని లాభాలు అర్జించుంచాలని కుట్రపన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలంలో ఇంత మంది వృద్ధులకు సేవ చేస్తున్నటువంటి వృద్ధాశ్రమాన్ని అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉండి ఆదుకునేది పోయి ఆర్థిక శాఖ మంత్రి పేరు చెప్పుకొని మండలంలోని కొంతమంది నాయకులు తహసిల్దార్ మరియు సిఐ డి తెచ్చి తక్షణమే స్థలం ఖాళీ చేయించాలని బైరాకాశ్రమంపై ఒత్తిడి తెచ్చినట్టు విశ్వసనీయ సమాచారం ద్వారా అందింది ఇది ఆర్థిక శాఖ మంత్రి కి తెలిసే జరిగిందా లేక అతని పేరు చెప్పుకొని చిన్న స్థాయిలో ఉన్నటువంటి నాయకులు ఈ పని చేస్తున్నారా అనేది ప్రశ్నార్థకంగా అందర్నీ ఆలోచింపచేస్తుంది గత 14 సంవత్సరములుగా ఉరవకొండ నియోజకవర్గంలో కూటమీ ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి కష్టం లేకుండా అన్ని రకాలుగా ఆదుకుంటుంది .పూర్తి వివరాల్లోకి వెళ్ళితే గొట్కూరు గ్రామం లోని కొంత మంది నాయకులు అధికార పార్టీ అడ్డం పెట్టుకొని బైరాకు ఆశ్రమాన్ని సాకుగా చూపిస్తూ స్థలాన్ని కాజేయాలని మోసపూరిత కుట్రలు పన్నారు. వాస్తవానికి 16సంవత్సరలుగ ఎంతో మంది కలెక్టర్లు తహసీల్దారులు మారిన ఆశ్రమం గురించి ఏ ఒక్కరు కూడా



తీసివేయాలని ఆలోచన లేదు అలాంటిది ఇప్పటికిప్పుడు మండల నాయకులు ఒత్తిడులతో ఉన్న పళంగా ఆశ్రమాన్ని ఖాళీ చేయడం ఏంటి అని ఆశ్రమం లోని వృద్దులు కన్నీటి పర్యంతం అయ్యారు.కనీసం జిల్లా కలెక్టర్ ఈ యొక్క వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తే వృద్ధులు పడే బాధ వారు అనుభవించే కష్టాలు ఏ విధంగా ఉన్నాయో ఇట్టే అర్ధమవుతుంది ఎండుటకు వయసులో ఉండడానికి కనీస వసతి కల్పించాలని బైరాకు ఆశ్రమాన్ని అక్కడే కొనసాగించాలనిమనం దినపత్రిక ద్వారా ఆకాంక్షిస్తున్నాం



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం జులై 09 మనంన్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఏమేరకు చేరుతున్నాయో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలనలోతొలియేడాదికార్యక్రమంలో భాగం గా బుధవారం ఆయన రాయదుర్గం పట్టణంలో 7వ వార్డులో పర్యటించారు. ఈ మేరకు పట్టణం లోని ఇంటింటికి వెళ్లి పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం తదితర పథకాలపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూప్రజాసంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. రాష్ట్రంలోపేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.ఈ నేపథ్యంలో పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా అర్హులైన లబ్ధిదా రులు ఎవరైనా తమకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందలేదనిచెబితే..వెంటనే సంబంధిత అధికా రులతో అందుకు కారణాలపై ఆరాతీ స్తున్నారు. నిజమైన లబ్ధిదా రులు సాంకేతిక, ఇతరత్ర కారణాలతో అందకపోతే వెంటనే వారికి తదుపరి తప్పకుండా అందాలని అక్కడికక్కడే ఆదేశిస్తు న్నారు. ప్రభుత్వ నిబంధనలమేరకు అందుకుంటే ఆ విషయాన్ని వివరిస్తున్నారు. సుపరి పాలనతో చేపట్టినపథకాలుగురించిప్రచురించిన కరపత్రాల ను ప్రజలకు అందచేస్తూ... పేదరికం లేని సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలియచేస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు.. ఎమ్మెల్యే తమ ఇంటి వద్దకు వచ్చి యోగక్షేమాలు విచారించటం, పిల్లలను ఆప్యతగా పలకరిస్తున్నడటం పట్ల ప్రజానీకం సంతృప్తి వ్యక్తపరుస్తున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు,డబ్బిడి శివ, గాజులవెంకటేషులు, పురుషోత్తము, హనుమంతు, బుల్లారి జ్యోతి,పూజారి తిప్పాయ్య,కడ్డిపూడి మభూ, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు



**హిందూపురం టౌన్ జులై 9 మనంన్యూస్ :** స్థానిక మున్సిపాలిటీలో 9 వ వార్డులోని శ్రీకంఠపురం 71వ బూత్‌లో ఎమ్మెల్యే పద్మవిభూషన్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో వార్డ్ కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమన్ని బుదవారం నిర్వహించడం జరిగింది.ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, సీనియర్ నాయకులు వడ్డే ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లింగప్ప, సునీల్ ,దుర్గ నాని ,బూత్ ఇంచార్జ్, శివ ,గోవింద, మల్లికార్జున, సికిందర్, అశోక్, రఫిక్ ,భాష, అబ్దుల్ ,ఫైరోజ్, మహేష్ ,మళ్ళీ వెంకటేష్ షాకీర్ సురేంద్ర మూర్తి పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులుపై అవగాహన

**తనకళ్ళు,జులై 09 (మనంన్యూస్):**తనకల్లు మండల పరిధిలోని సి. జి ప్రాజెక్ట్ వద్ద గల గురుకుల పాఠశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ వాత్సల్య పథకం బాలల హక్కు పరివేక్షణ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ మార్గరెట్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవి మరియు సత్య సాయి జిల్లా నుంచి వచ్చిన వోఆర్ డబ్ల్యూ మేఘన,ఫాతిమాబి ఈ సందర్భంగా పిల్లలకు బాలల హక్కులుచదువుఉన్న బలం బలహీనత సమాజంలో జరుగుతున్న విషయాలపై క్షుణ్ణగా విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరీ మార్గరెట్, సూపర్వైజర్ లక్ష్మీదేవి,హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం,వోఆర్ డబ్ల్యూ మేఘన ఫాతిమాభి, ఉపాధ్యాయులు భార్గవి, శివన్న శారద,పారేసి నాయక్, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.



# అమరాపురంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం

- అంగన్వాడీ ఆశ వర్కర్లు భారీ ర్యాలీ





**అమరాపురం,జులై 09,మనంన్యూస్:** వివిధ కార్మిక సంఘాలు పిలుపు మేరకు చేపట్టిన దేశ వ్యాప్తసమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన అమరాపురంలో మండలంలోని అంగన్వాడీలు,ఆశ వర్కర్లు కలసి నిర్వహించిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతమైంది.అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు పట్టణంలోని పాత పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన వీదులు గుండా ఎర్ర జెండాలు చేతబట్టి,నినా దాలు చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. బస్టాండ్‌లో వారు రోడ్డుపై బైటయించారు.ఈ సనందర్భంగా సిఐటియు మాబుఖాన్,ఐసిడిఎస్ గుడిబండ ప్రాజెక్ట్ అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు ఆర్.నాగమణిలు మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు అనసూయ, రామక్క, సరస్వతమ్మ,త్రివేణి,లక్ష్మీ,అనసూయ తదితరులు, మండలంలోని అంగన్వాడీలు,ఆశ వర్కర్లు,కార్మికులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కోసం నమోదు చేసుకోండి

జులై 15 లోపు క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోండి



**గుత్తి రూరల్ జూలై 09 మనంన్యూస్** : గుత్తి మండలం పరిధిలోని ఉభిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో రెడ్డి పల్లి సైంటిస్ట్ కోనేరు లక్ష్మణ మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం పైన తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేయటం జరిగినది. ఖరీఫ్ సీజన్ లో విత్తనం ప్రతి రైతు విత్తన శుద్ధి చేయాలి అని అలాగే భూసార పరీక్ష ప్రకారం ఎరువులు కానీ పురుగు మందులు కానీ వేసుకోవాలి అని తెలియజేయటం జరిగినది. గుత్తి ఏడి ఏ వెంకటరాముడు మాట్లాడుతూ జూలై 15 లోపు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు తెలియ జేయడం జరిగినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున ఉన్న పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ట్రాక్టరు పరికరాలు గురించి తెలియ జేయటం జరిగినది. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి ముస్తాక్ అహ్మద్, వి హెచ్ ఎ అజయ్, వి ఏ ఏ సాగర్, రైతులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలి

నారాయణపురంలో నూతన వంతెన నిర్మాణ పనులను

పరిశీలించిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం జూలై 09 మనంన్యూస్ ప్రతినిధి** : నారాయణపురంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను నాణ్యతతో చేపట్టాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నియోజకవర్గం పరిధిలోని నారాయణపురంలో బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించి నూతన వంతెన నిర్మాణ పనులను అధికారులు, టీడీపి నాయకులతో కలిసి పరిశీలించారు. మరి కొద్ది రోజుల్లోనే ఈ వంతెన నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనంతపురం నియోజక వర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

**రాప్తాడు, జూలై 9, మనంన్యూస్:** రాప్తాడు మండలం గ్రామాల్లోని రైతులందరికీ పాలకవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మెరుగైన సేవలు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపు నిచ్చారు. బుధవారం అనంతపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాప్తాడు మండలం రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశము నిర్వహించారు. ఎమ్మెల్యే, ఇన్చార్జ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు మంజూరు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను తెలియ చేసి మంజూరు చేయించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి పని చేయాలన్నారు. మరూరు సొసైటీ ప్రెసిడెంట్‌గా మరూరు గోనుగుంట్ల గోపాల్ ను, బుక్కచెర్ల సొసైటీ ప్రెసిడెంట్‌గా బుకచెర్ల బ్రహ్మానందరెడ్డి లను ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య, గంగులకుంట రమణ,నంబూరి రమణ, మరూరు కేశవయ్య, ఎంపీటీసీ సభ్యుడు జాఫర్, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, కొత్తపల్లి నారాయణస్వామి, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# పంటల భీమాకు రైతులు నమోదు చేసుకోండి

– అమరాపురం మద్దనకుంట గ్రామల్లో పొలం పిలుస్తోంది – అమరాపురం మంజునాథ్



**అమరాపురం,జులై 09,మనంన్యూస్:** 2025వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలను సాగు చేసిన మండలంలోని రైతులు పంటల భీమ కోసం నమోదుచేసుకోవాల్సిందిగా,అమరాపురం మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. బుధవారం మండలంలోని అమరాపురం, మద్దన కుంట గ్రామాల పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూవేరుశనగను జులై నెల ఆఖరు వరకు సాగు చేయవచ్చని అయన తెలిపారు. మంచి పదునైన వర్షం పడితేనే విత్తనం వేసుకావాల న్నారు. అరకొర తేమకు విత్తుకుంటే మొలక శాతం తగ్గుతుందన్నారు. అలాగే పంటల భీమపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారిత భీమా లో వేరుశనగ, పత్తి, దానిమ్మ, టమోటా, చీనీ పంటలు అమలవు తున్నట్లు అయన తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తెసుకున్న రైతులు జులై 15 వ తేదీలోపు బ్యాంకు అధికారులను సంప్రదించి పంటల భీమా నమోదు చేసుకావాల న్నారు. పంట రుణాలు తెసు కోని వారు మీ సేవా కేంద్రంలో, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లలో నమోదు చేసుకోవచు న్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద జిల్లా యూనిట్‌గా రాగి, ఆముదం మండల స్థాయి యూనిట్‌గావరి,మొక్కజొన్న,గ్రామ స్థాయి యూని ట్‌గా కంది పంటను పరిగణించడం జరిగింద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు, కౌలు రైతులు సద్వి నియోగం చేసువాలన్నారు. పంటప్రీమియం – ఎకరాకు (రూ. భీమా మొత్తం – ఏకరాకు (రూ.)ఆఖరు తేదీ జులై 15 లోపల వేరుశనగకు 648 32000. పత్తి 1923,38000 ,దానిమ్మ 3796 ,75000మోటా 1619 32000. బత్తాయి 2783 55000.వరి పంట సాగు ఆగస్టు 15 లోపల 200 40000.మొక్కజొన్న జులై 31లోపల165 33000.కందులు 102 20000, రాగులు పంటలు సాగుచేసిన రైతులు జులై 31లోపల 100 20000పంటల భీమ కోసం మం డలంలోని రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా ఏఓ మంజునాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ అమర్నాథ్ రెడ్డి రైతు సేవా కేంద్రాల అధికా రులుమహాలక్ష్మీ,రాఘవేంద్ర,మోహన్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పంటల భీమాకు రైతులు నమోదు చేసుకోండి

– గోవిందాపురం గంగులవాయి పాళ్యంలో పొలం పిలుస్తోంది – మడకశిర ఏఓ వడ్డే తిమ్మప్ప



**మడకశిర,జులై 09,మనంన్యూస్:** 2025వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలను సాగు చేసిన మండలంలోని రైతులు పంటల భీమ కోసం నమోదు చేసుకోవాల్సిందిగా,మడకశిర మండల వ్యవసాయశాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. బుధవారం మండలంలోని గోవిందాపురం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వేరుశ నగను జులై నెల ఆఖరు వరకు సాగు చేయ వచ్చని అయన తెలిపారు. మంచి పదునైన వర్షం పడితేనే విత్తనం వేసుకావాల న్నారు. అరకొర తేమకువిత్తుకుంటేమొలకశాతం తగ్గుతుం దన్నారు. అలాగే పంటల భీమపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారితభీమాలోవేరుశనగ,పత్తి,దానిమ్మ, టమో టా, చీనీ పంటలు అమలవు తున్నట్లు అయన తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తెసుకున్న రైతులు జులై 15వ తేదీలోపు బ్యాంకు అధికారు లను సంప్రదించి పంటల భీమా నమోదు చేసుకావాలన్నారు. పంట రుణాలు తెసుకోని వారు మీ సేవా కేంద్రంలో, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లలో నమోదు చేసుకోవచున్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద జిల్లా యూనిట్‌గా రాగి, ఆముదం మండల స్థాయి యూనిట్‌గా వరి, మొక్కజొన్న, గ్రామ స్థాయి యూనిట్ గా కంది పంటను పరిగణించ డం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు, కౌలు రైతులు సద్వినియోగం చేసువాలన్నారు. పంట ప్రీమియం – ఎకరాకు (రూ.)భీమా మొత్తం– ఏకరాకు (రూ.)ఆఖరు తేదీ జులై 15 లోపలవేరుశనగకు 648 32000. పత్తి 1923 38000, దానిమ్మ 3796 75000, టమోటా 161932000.బత్తాయి 2783 55000.వరి పంట సాగు ఆగస్టు 15 లోపల200 40000.మొక్కజొన్న జులై 31లోపల 165 3000.కందులు 102 20000,రాగులు పంట లు సాగుచేసిన రైతులు జులై 31లోపల 100 20000 పంటల భీమ కోసం మండలం లోని రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా ఏఓ వడ్డే తిమ్మప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు

**హిందూపురం జులై 09 (మనం న్యూస్)** : హిందూపురం పట్టణం 27 అడుగుల అంజనేయ స్వామి ఏకశిలా విగ్రహం ప్రాంగణము మేళాపురం నందు దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకుశ్రీ వివేకానంద యోగ కేంద్రము ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయి. ఈ శిక్షణా తరగతులకు ప్రతిదినము 50 మంది పైబడి యోగా శిక్షణకు హాజరవుతున్నారని వివేకానంద యోగా కేంద్రము కార్యదర్శి, సహ కార్యదర్శి బదరీ నారాయణ, కరే రమేష్ తెలిపినారు. యోగా మాస్టర్లు మాకం బాలాజీ కుమార్, దేవాంగం శంకరప్ప, ముదిరెడ్డిపల్లి నరసింహా రెడ్డి, ఈరంటి బాలాజీ ఈ శిక్షణా కార్యక్రమంలో యోగా శిక్షణ ఇస్తున్నారు. ఈ యోగా శిక్షణ తరగ తులకు ముదిరెడ్డిపల్లి, మేళాపురం, సదాశివ నగర వాసులు శిక్షణ పొందు తున్నారు దేవాలయం కమిటీ సభ్యులు ప్రభాకర్, ప్రియా గంగాధర్, నారా



యణస్వామి,చౌడేష్,లక్ష్మీనారాయణ,వెంకటేష్ మొదలగువారు శ్రీ వివేకానంద యోగ కేంద్రం వారికి ధన్యవాదాలు తెలిపినారు . ప్రతి దినం యోగ చేయడం వల్లమానసిక,శారీరకఆరోగ్యంకలుగునని దేవాలయ కమిటీ వారు తెలిపినారు.

## మడకశిరలో ఘనంగా ప్రారంభమైన గురుపౌర్ణమి వేడుకలు

– గోమాత శ్రీ సాయి వ్రతాల్లో పూజల్లో పోటెత్తిన భక్తులు



**మడకశిర,జులై 09,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయంలో బుధవారం ఉదయం గురుపౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభ య్యాయి.దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో గోమాత లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సాయివ్రతంనుఅత్యంతనిష్టతో నిర్వహించారు. బాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం గావించారు. బాబా వారి ఉత్సవమూర్తి ని బంగారు పల్లకిలో పుర వీధులగుండా మేళా తాళాలతో ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి నినాదంతో భజన భక్తం బృందం,భక్తులు భారీ ఎత్తున ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. నేడుగురువారం గురు





పౌర్ణమి వేడుకల్లో భాగంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు బాబా దేవాలయం ఫౌండర్,మాజీ డిఎస్పీ ఓ.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక కర్నాటక,ఉమ్మడి అనం తపురముజిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్

- మరి మాట తప్పి ఎలా పోటీ చేశావ్.. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న
- నారాయణపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం జులై 09 మనంన్యూస్ప్రతినిధి :** అనంతపురం నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను మరో చోటికి తరలించ కుంటే ఎన్నికల్లో పోటీ చేయననిచెప్పినవైసిపి నేత అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజక వర్గం పరిధిలోని నారాయణ పురం పంచాయతీలో బుధవారం జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు మంచి స్పందన



కనిపించింది. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను తాము నెరవేర్చామన్నారు. అంతే కాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పటికే 8.50 లక్షలు ఉద్యోగాలు కూడా వచ్చాయ న్నారు. ఎన్నికలకు మునుపు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి డంపింగ్ యార్డ్ తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేయడం జరిగిందన్నారు. అయితే మాట తప్పి ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పారని విమర్శలు ఎదుర్కొన్నార న్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రు.750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, రు.80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. నారాయణపురం పంచాయతీలో ఈ ఏడాదిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.రు. 6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మరో రెండుకోట్లరూపాయల పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. నారాయణపురం పంచా యతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామ న్నారు. ఏడాది కాలంలోనే ఇంత అభివృద్ధి చేసామని, రాబోవు నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల పాటు తమ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్నారు. రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలోటిడిపిజిల్లా ఉపాధ్య క్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల రఘు, బాలా, ఈశ్వరయ్య, వడ్డే హరి, వెంకట లక్ష్మీ, వరాలమ్మ, హాజీ, నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, జయరాం నాయక్, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎంపిక



**బొమ్మనహాళ్ జూలై 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామం లోని స్థానిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుల ఎంపిక కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైతులు బుధవారం మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మండల టిడిపి నాయకులు,రైతులుపెద్దఎత్తునహాజరైపూలమాలతో,సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రైతులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ చైర్మన్‌ను కలసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్



**గోరంట్ల జులై 9 మనం న్యూస్ :** విజయవాడలలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ చైర్మన్ తో సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జిఎంశేఖర్ కలిశారు. ఈ సంద ర్భంగా శ్రీ రామారావు తో శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జిఎం శేఖర్ స్టేట్ చైర్మన్ తో మాట్లాడుతూ పాలసముద్రంలో నిర్మించ బోయే రెడ్ క్రాస్ సొసైటీ హాస్పటల్లో గురించి వారితో వివరంగా చర్చించారు. అతి త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామని జిల్లా చైర్మన్ తెలిపారు.

# నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకోవాలి

**రాప్తాడు,జూలై 9, మనంన్యూస్:** రాప్తాడు గ్రామంలోని ప్రజలందరూ నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శివ శంకర్, ఉప సీఈవో వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. బుధవారం రాప్తాడులో ఇంటింటా పర్యటించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఆనంద్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, కన్వీనర్ కొండప్ప, రాప్తాడు సర్పంచ్ తిరుపాల్ పాల్గొన్నారు.



# పంటల భీమాకు రైతులు నమోదు చేసుకోండి

– మోరు బాగులు తాళికెర గుణే మోరుబాగులు గ్రామాల్లో పొలం పిలుస్తోంది – గుడిబండ ఏఓ వీర నరేష్



**గుడిబండ,జులై 09,మనంన్యూస్:** 2025వ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలను సాగు చేసిన మండలంలోని రైతులు పంటల భీమ కోసం నమోదు చేసుకోవాల్సిందిగా గుడిబండ మండల వ్యవసాయశాఖ అధికారి వీర నరేష్ తెలిపారు. బుధవారం మండలంలోని మోరు బాగులు, తాళికెర, గుణేమొరు బాగులు గ్రామాల పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూవేరుశనగను జులై నెల ఆఖరు వరకు సాగు చేయవచ్చని అయన తెలిపారు. మంచి పదునైన వర్షం పడితేనె విత్తనం వేసుకావాల న్నారు. అరకొర తేమకు విత్తుకుంటే మొలక శాతం తగ్గుతుందన్నారు. అలాగే పంటల భీమపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారిత భీమా లో వేరుశనగ, పత్తి, దానిమ్మ, టమోటా, చీనీ పంటలు అమలవుతున్నట్లు అయన తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తెసుకున్న రైతులు జులై 15 వ తేదీలోపు బ్యాంకు అధికారులను సంప్రదించి పంటల భీమా నమోదు చేసుకావాలన్నారు. పంట రుణాలు తెసుకోని వారు మీ సేవా కేంద్రంలో, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లలో నమోదు చేసుకోవచున్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద జిల్లా యూనిట్‌గా రాగి, ఆముదం మండల స్థాయియూనిట్‌గా వరి, మొక్కజొన్న, గ్రామ స్థాయి యూనిట్‌గాకందిపంటనుపరిగణిం చడం జరిగింద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు, కౌలు రైతులు సద్వి నియోగం చేసువాలన్నారు. రైతుల సమావేశమై అయన వివిధ అంశాలు పట్ల పలు సూచనలు, సలహాలు నిచ్చారు.పంట ప్రీమియం –ఎకరాకు



(రూ. )భీమా మొత్తం – ఏకరాకు (రూ. )ఆఖరు తేదీ జులై 15 లోపలవేరుశనగకు 648 2000.పత్తి 1923 38000 ,దానిమ్మ 3796 75000 ,టమోటా 1619 32000 .బత్తాయి 2783 55000.వరి పంట సాగు ఆగస్టు 15 లోపల200 40000.మొక్కజొన్న జులై 31లోపల165 33000.కందులు 102 20000, రాగులు పంటలు సాగు చేసిన రైతులు జులై 31లోపల 100 20000 పంటల భీమ కోసం మండలంలోని రైతులు నమోదు చేసుకోవా ల్సిందిగా ఏఓ వీర నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు మంజుళ,శారద, రైతు సేవా కేంద్రాల అధికారులు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మడకశిరలో ఎమ్మెల్యే సతీమణి ఎంఎస్ ఉమాదేవికి ఘన స్వాగతం

– మూడవరోజు సుపరి పాలన లో తొలి అడుగులుకు అనూహ్య స్పందన – 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర



**మడకశిర,జులై 09,మనంన్యూస్:** ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండళి సభ్యులు ఎంఎస్ రాజు సతీమణి శ్రీమతి ఎంఎస్ ఉమాదేవికి 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సుభద్ర నాగేంద్ర,మారుతి నగర్ వాసులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమాదేవికి కౌన్సిలర్ సుభద్ర శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మడకశిర పట్టణంలోని 17వ వార్డులో మూడవ రోజు టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,పార్టీ శ్రేణులతో కలసి ఆమె ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మా ధ్యేయమన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ల ప్రత్యేక కృషితో మడకశిరను అన్ని విధాలుగా అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం కృషి వలన సుపరి పాలన దిశగా అడుగులు వేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు ఆమె వివరించారు, ఆమె నేరుగా మహిళలు, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతీ వార్డును మరింత అభివృద్ధి చేస్తామని ఆమె భరోసా నిచ్చారు. ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు,వీధిలైట్లు,విద్యుత్ స్తంభాలు,వాటిపై సత్వర చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యేతో చర్చించనున్నట్లు ఉమాదేవి తెలిపారు. పట్టణంలోని శ్రీ అభయఆంజనేయస్వామికిప్రత్యేకపూజలు జరిపించారు. 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్రతో పాటు టిడిపి శ్రేణులు కలసి ఎం ఎస్ ఉమాదేవికి వాల్మీకీ మహర్షి చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్ర మంలో తెదేపా సీనియర్ నాయకులు మాధవరాజు. ఓబులేష్. ఆపద్ధర్మ చైర్పర్సన్ వెంకట లక్ష్మమ్మ. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాధమ్మ రాజు. కౌన్సిలర్లు నరసిం హారాజు.సుభద్ర నాగేంద్ర.మేఘనరమేష్.ఉమాశంకర్.ఆసుపత్రికమిట ీసభ్యుడు డాక్టర్ కృష్ణమూర్తి,మాజీ కౌన్సిలర్ నారాయణప్ప,పట్టణ అధ్యక్షుడునాగరాజు,కార్యదర్శితిమ్మరాజు, పుల్లయ్య, క్లస్టర్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, మెప్మా ఆర్పీలు శకుంతలమ్మ,అఖిలమ్మ,శ్రీదేవి,శాంతమ్మ, శివమ్మ, నాగరత్నమ్మ, భాను,లక్ష్మి, మహిళ నాయకురాలు వరలక్ష్మి, నాగలక్ష్మి, రాధా, శ్యామల, సచివాలయ సిబ్బంది రవి, కవిత,తెదేపా నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మినీ ట్రక్ ఎస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్..

- 1250 టచ్ పాయింట్లు లేదా ఆన్లైన్ బుకింగ్ సౌలభ్యం





**అనంతపురం, జులై 9 మనంన్యూస్ :** టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికింది. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారత దేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నతమైన విలువను అందిస్తుంది. కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం ( సిఎన్జి ం పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుంది - ఇది వినియోగదారులకు వారి వ్యాపార అవసరాలకుఅనువైనఉత్పాదననుఎంచుకునేసౌలభ్యాన్ని అందిస్తుంది. దేశ వ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్ పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్లైన్ అమ్మ కాల ప్లాట్ఫామ్ అయిన ఫ్లీట్వెర్స్లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్ను బుక్ చేసుకోవచ్చు.

## రైలు ఢీకొని తెలుగు ఉపాధ్యాయుడు దుర్మరణం



**అనంతపురం జులై 9 మనంన్యూస్ ప్రతినిధి :** బుక్కరాయసముద్రం మం డలం సిద్ధరాంపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యా యుడు అంకిరెడ్డి(45) మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని రాంనగర్ రైల్వే గేట్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు.జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులోనివసిస్తున్నఅంకిరెడ్డికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడు అంకిరెడ్డి గత 13 ఏళ్ళ నుండి బుక్కరాయసముద్రం జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో విధులు నిర్వహించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా సిద్దరామపురం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కు బదిలీపై వచ్చారు.

## బుక్కచర్ల సొసైటీ అధ్యక్షుడుగా బ్రహ్మానందరెడ్డి



**రాప్తాడు, జూలై 9, మనం న్యూస్:** రాప్తాడు మండలం బుక్కచర్ల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ( ప్రెసిడెంట్ )బుక్కచర్ల గ్రామ నివాసి తెలుగుదేశం పార్టీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూరాప్తాడు మండలం తెలుగుదేశం పార్టీలోమండలప్రజలకుదీర్ఘకాలంగా సేవలు అందించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సహకార సంఘం అధ్యక్షుడు పదవి అప్పగించారన్నారు. సొసైటీ లో సభ్యత్వం ఉన్న రైతులకు అన్ని రకాల సేవలు అందించి న్యాయం చేస్తామన్నారు.

## మరూరు సొసైటీ అధ్యక్షుడుగా గోనుగుంట్ల గోపాల్



**రాప్తాడు, జూలై 9, మనం న్యూస్:** రాప్తాడు మండలం మరూరు సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ( ప్రెసిడెంట్ )మరూరు గ్రామ నివాసి తెలుగు దేశం పార్టీ నాయకుడు గోను గుంట్ల గోపాల్ ఏక గ్రీవంగా ఎంపిక య్యారు. అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్ మాట్లాడుతూ రాప్తాడు మండ లం తెలుగుదేశం పార్టీలో మండల ప్రజలకు దీర్ఘకాలంగా సేవలు అందిం చినం దుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మారూరు సహకార సంఘం అధ్యక్షుడు పదవి అప్పగించారన్నారు. సొసైటీ లో సభ్యత్వం ఉన్న రైతులకు అన్ని రకాల సేవలు అందించి న్యాయం చేస్తామన్నారు.

## ఆర్పీలకు ట్యాబ్ లు పంపిణీ చేసిన మునిసిపల్ చైర్ పర్సన్



**హిందూపురం జులై 09 (మనంన్యూస్) :** స్థానిక పురపాలక సంఘం పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు సేవలు వేగంగా అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పురపాలక సంఘం మంత్రి పి.నారా యణ, హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం మునిసిపల్ కార్యాలయంలో ఆర్పీలకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరై. ట్యాబ్లు అందించారు.. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర సేవలను, పథకాలను వేగంగా మహిళలకు అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విధానానికి అడుగులు వేస్తుంది. అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలోని 2680 సంఘాలు ఉండగా 81 ఎస్.ఎల్.ఎఫ్.లకు 81 మంది ఎస్.ఎల్.ఎఫ్. ఆర్.పి.లు మరియు రెండు పట్టణ సమాఖ్యలు మొత్తం 83 మంది మెప్మా పరిధిలో సమాఖ్యల రిసోర్స్ పర్సన్ లు వివరాలను చరవాణిలో పొందుపరిచేవారు. మెప్మాకు చెందిన పలు యాప్ లు చరవాణిలో డౌన్ లోడ్ చేసుకొని వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అనుసందానము చేసేవారు. ఒక్కొక్క సారి అవి సక్రమంగా పని చేయక ఇబ్బందులు ఎదురుకొనేవారు. వీటిని గమనించిన ప్రభుత్వం అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటి లలోని ఆర్.పి.లకు, మెప్మా సిబ్బందికి ట్యాబ్లు అందజేయడం జరిగినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, మొబైల్ బుక్ కీపింగ్, స్వయం ఉపాధి కింద వ్యక్తిగత మరియు సంఘాల సభ్యులకు ఆర్థికంగా సహాయం చేకూర్చి స్వయం సహాయక లింకేజి ద్వారా సంఘాల ఏర్పాటుకు ట్యాబ్ లు ఎంటో ప్రయోజనకరంగా ఉంటాయి. బ్యాంకు ఋణాలు, సంఘ సభ్యుల ముఖ అథారిటీతో ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, ఋణాల వివరాల లావాదేవీలు అప్పటికి అప్పుడు తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా ' ప్రభుత్వం అందించిన ట్యాబ్ ల ద్వారా అను సందానము చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆర్ సునీతరెడ్డి, నాగేంద్రమ్మ,12వ వార్డు రహమత్ బీ, నాగమణి, ఆయుబ్, అంజలి,టీడీపీ నాయకులు దుర్గా నవీన్, డైమండ్ బాబా, హనుమంతు, అంజి, ఇలియాజ్, శశికళ, మెప్మా టీఎంసీ గంగులయ్య, టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మెప్మా సిబ్బంది సీ.ఓ.లు ఆర్పీలు తది తరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సత్కరించిన బీజేపీ నూతన అధ్యక్షులు





**అనంతపురం జులై 09 మనం న్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షునిగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన మాధవ్ బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ను కలసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ మాధవ్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో ఎన్డీఏ అజెండా రెండింటిని సమపాళ్లలో చూస్తానన్నారు. రాష్ట్రంలో రాజకీయాలకు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి ఎదుగుతుందన్నారు. దానికి తగ్గట్టుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ కార్యకలాపాలను రూపొందించుకోవాలని కోరారు.

## గుడిబండ మహాత్మా జ్యోతి బాపూలే బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ

- తహసీల్దార్ శ్రీధర్



**గుడిబండ,జులై 09,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల కళాశాలను బుధవారం స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్బంగా అయన వంటశాల,సరుకులు నిల్వ గదులు,భోజన శాల తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు.సరుకులు నిల్వ,వంటకు ఉపయోగించే కూరగాయలు,ఇతరాత్ర వాటిని అయన తనిఖీ చేసారు.అనంతరం అయన విద్యార్థులతో మమేకమై ముఖాముఖిగా మాట్లాడారు. అధ్యాపకులు విద్యా బోధనలు ఎలాచేస్తున్నారు, ప్రభుత్వం నిర్ణయించిన విదంగానే మెనూ సక్రమంగా అందిస్తున్నారా తదితర వాటిపై అయన అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ తో అయన మాట్లాడుతూ కళాశాల మొదటి సంవత్సరం అడ్మిషన్ పట్ల అడిగి తెలుసుకు న్నారు. కళాశాల పరిసరాలను అయన పరిశీలిం చారు. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యనం దిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకుని



రావాల్సిందిగా అయన తెలిపారు.అనంతరం తహసీల్దార్ శ్రీధర్ కు ప్రిన్సిపాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం,సిబ్బంది కలసి శాలువాకప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళకు నిత్యావసరాలు అందజేత

**అనంతపురం, జూలై 09, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్. హేమలత సమక్షంలో పకీరమ్మ అనే పేద మహిళలకు రెండు నెలలకు సరిపడా సరుకులు అందించారు. పకీరమ్మ ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తోంది. పకీరమ్మ కూతురు, కుమారుడు మృతి చెందడంతో కూతురు కుమారుడి పిల్లలను ఫకీరమ్మ పోషిస్తుంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను గమనించి బాధ్యతగా బుధవారం పుట్టినిల్లు ఆశ్రమంలో నిర్మలమురళి, డాక్టర్ ఆర్ఎంవో హేమలత సమక్షంలో రెండు నెలలకు సరిపడా సరుకులు, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు.ఈసందర్భంగానిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు కమలాకర్ వారి సతీమణి భాగ్యలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న పకీరమ్మ బాధ్యతగా తమ కూతురు, కుమారుడు పిల్లలను చూసుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ఆ పిల్లల చదువుకు సహాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్.జి.హేమలతమాట్లాడుతూపుట్టినిల్లు ఆశ్రమం వృద్ధులు మహిళలు ఉండటానికి సౌకర్యంగా ఉందన్నారు.పుట్టినిల్లుఆశ్రమంపేదలకు, నిస్సహాయులకు ఆసరా కల్పించడానికి ఏర్పాటు చేసిన పుట్టినిల్లు ఆశ్రమం అభినందనీ యం అన్నారు. తనకురెండునెలలకుసరిపడాసరుకులు అందించిన నిర్మలమురళికి పకీరమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలోట్రస్ట్సభ్యులు సాయిపల్లవి, శోభ, రాము, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పుట్లూరు మండల టీడీపీ పరిశీలికులుగా వడ్డే వెంకటేశులు







**అనంతపురం, జుల్కె 9 మనం న్యూస్** : సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంవిజయవంతమైంది. పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాలతో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి సూచనల మేరకు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులుని పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక ఎన్నికల వ్యూహాలపై వివరంగా చర్చించారు. పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే కాకుండా, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా నేతలు దృష్టి సారించాలని విన్నవించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ..పుట్లూరు మండలంలోని మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, 23 పంచాయతీల అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శిలు, అనుబంధ కమిటీల ఎన్నికపై పరిశీలించామని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీపట్లఅంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారి వివరాలను రాష్ట్ర అధిష్టానానికి పంపుతున్నట్లు పరిశీలకులు కుంచపు వడ్డే వెంకటేశులు తెలిపారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, నియోజకవర్గం నాయకులు ఈసీ బాబు, మండల అధ్యక్షుడు బాల రంగయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ శివారెడ్డి, మాజీ సర్పంచ్ శివపతి నాయుడు, పంచాయతీల వారీగా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# 10న ఆదర్శ పాఠశాలలో సమావేశం

### ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరత్న శేషాద్రి



**రాప్తాడు, జులై 9,మనం న్యూస్:** రాప్తాడు ఆదర్శపాఠశాలలో జులై 10న తల్లి దండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరత్న శేషాద్రి, ప్రిన్సిపల్ అంజలిదేవి తెలిపారు. బుధవారం రాప్తాడుఆదర్శ పాఠశాల లో చైర్మన్, ప్రిన్సిపల్ మాట్లాడుతూఅధికారులు,తల్లిదండ్రులతో స మావేశంనిర్వహించేందుకుఅన్ని ఏర్పాట్లు చేశా మన్నారు.సమావేశానికిరాప్తాడు పాలకవర్గ స భ్యులు,తల్లిదండ్రులుహాజరైసమావేశంవిజ య వంతంచేయాలనికోరారు. ఉపాధ్యా యు లు శ్రీ రాములు,శివానంద,మల్లికార్జున, పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీపై అవగాహన కల్పించిన అధికారులు

**డి హిరేహాల్ జూలై 9 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిజియోథెరపీపై మండల డెవలప్మెంట్ అధికారి దాసానాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఫిజియోథెరపీపై అవగాహన కల్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బలరాం రావు అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ మరియు కార్యా లయపు సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతన సింగల్ విండో అధ్యక్షులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ కుమారస్వామి శివకుమార్‌లకు ఘన సన్మానం



**అగళి,జూలై 09 మనంన్యూస్ :** ఆగళి సింగల్ విండో అధ్యక్షులుగా కుమార్ స్వామిని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వెల్లువడించారు. జిల్లాలోని పదవీకాలంముగిసినప్రాథమికవ్యవసాయసహకారపరపతిసంఘం (సొసైటీల కు ) త్రిసభ్య కమిటీలను నియమించారు. ఇందులో కమిటీలో అధ్యక్షుడుతో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అగళి సింగిల్ విండో అధ్యక్షులుగా మాజీ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి ని నియమించారు. తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం క్రియాశీలకంగా పనిచేస్తుండడంతో అనేక పదవులు అనుభవించారు. మూడు పర్యాయాలు నిరంతరంగామండలపార్టీఅధ్యక్షులుగా కొనసాగి అత్యుత్తమ సేవలందించారని మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిషలు ప్రత్యేక కృషి చేశారని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు పొందారు. అలాగే మండల టిడిపి క్లస్టర్ ఇన్చార్జిగా శివ కుమార్ ను మరియొకసారి ఎన్నుకున్న సందర్భంగా వారిరువురికి మండల నాయకులు శుభాకాంక్షలు తెలి య జేస్తూశాలువాలుకప్పిపూలమాలలువేసిఘనంగా సన్మాని ంచారు. కార్యక్ర మంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజు, ఇరిగేపల్లి మాజీ సర్పంచ్ నింగన్న,ఏటిఎంకరియన్న, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కరియన్న, హెచ్డిహల్లిమంజు నాథ్, కసాపురం మాజీ డీలర్ మల్లేష్,అగళి డీలర్ చిగనాగప్ప, మండల రైతు సంఘం అధ్యక్షుడు అల్లికెర రామన్న, ప్రకాష్, వసంతప్ప, పాల్గొన్నారు

# పంటల బీమాలో రైతులు నమోదు చేసుకోవాలి



**రాప్తాడు, జూలై 9,మనంన్యూస్:** రాప్తాడు మండలంలో పంటలు సాగు చేసిన రైతులు పంటల బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలని రాప్తాడు మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. బుధవారం రాప్తాడు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ పంటల బీమా కోసం బ్యాంకులలో రుణం నవనీకరణ సమయంలో,కామన్‌సర్వీస్ కేంద్రంలో, రైతులు స్వయంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్ నందు పంటల బీమాను నమోదు చేసు కోవచ్చునని అన్నారు. రైతులు అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.రైతులు ప్రీమి యం చెల్లించేందుకు వన్ బి ,ఆధార్ కార్డు, బ్యాంక్‌ఖాతాజిరాక్స్,చరవాణినెంబరు తీసుకు వెళ్లాలన్నారు.కౌలు రైతు సీసీ ఆర్ సి కార్డు, పంట ధ్రువీకరణ పత్రం తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దివ్య , ఏఈఓ రంజిత, వీ హెచ్ఏ సోనియా, విఏ ఏ శ్రీనివాసులు,ఎంపీఈఓపద్మ,రైతులు, పాల్గొన్నారు

# ఎన్నికల జాబితా నిర్వహణపై బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ



**ధర్మవరం జులై 09 మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నే షనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికా రులకు ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమములు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈకార్యక్రమంలోభాగంగాశ్రీసత్య సాయి జిల్లాలోని 160వనెంబర్‌ధర్మవరంఅసెంబ్లీ నియోజకవర్గంలో శిక్షణా కార్యక్రమం జరుగు తోంది. ఈ నెల 8వ తేదీ ప్రారంభమైన శిక్షణా కార్యక్రమం 10,11, 15, 16వ తేదీలలో జరుగుతోంది. బ్యాచ్ కి 50 మంది చొప్పున,ఆరు బ్యాచ్ లకు నియోజక వర్గ సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు స్థానిక రెవెన్యూడివిజనల్‌కార్యాలయంలో శిక్షణా కార్యక్ర మం నిర్వహి స్తున్నట్లు ఆర్డీఓ మహేష్ తెలిపారు.




# అమరాపురంలో 254 లీటర్లు కర్నాటక మద్యం బాటిళ్లు టేట్రా పాకెట్లు ధ్వంసం

### - శ్రీ సత్య సాయి జిల్లా పిఅండ్‌ఇ శాఖ ఎస్పీ గోవిందు నాయక్



**అమరాపురం,జులై 09,మనంన్యూస్:** అమరాపురంలో వివిధ కేసులలో పట్టుబడ్డ కర్నాటక అక్రమ మద్యం బాటిళ్లు,టేట్రా పాకెట్లను ధ్వంసం చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ సూపరిండెంట్ గోవింద్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో అయన మాట్లాడుతూ అమరాపురం పోలీస్ కు సంబంధించిన 65 ఎక్సైజ్ కేసులలో సీజ్ చేయబడిన ప్రాపర్టీని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ట్రాక్టర్ తో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. స్థానిక పోలీసు ఎ ఎసఐ రామాంజినేయులు,పోలీస్ కానిస్టేబుళ్ళు రంగ నాథ్,రమేష్,పి అండ్ ఇ పోలీసు సిబ్బంది, పంచా యతీ అధికారుల సమక్షంలో కర్ణాటక మద్యం సుమారు254.07 లీటర్లు అనగా సుమారు 2586 కర్ణాటక మద్యం ప్లాస్టిక్ ప్యాకెట్లను, బీర్ బాటిల్స్ లను ట్రాక్టర్ సహాయముతో పోలీస్ స్టేషన్ ఆవ రణములో ధ్వంసం చేసినట్లు అయన వివ రించారు. అమరాపురం మండలంకర్నాటకసరిహద్దుల్లో ఉన్నం దున కర్నాటక మద్యం అక్రమ రవాణా నిర్మూలనకు గట్టి చర్యలు చేపట్టనున్నట్లు పిఅండ్‌ఇఎస్పీగోవింద్‌నాయక్‌తెలి పా రు. స్థానిక పోలీసులు, పిఅండ్ఇ శాఖ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు మడకశిరలో బిఎల్‌ఓలకు శిక్షణ తరగతులు

### - గుడిబండ మండలం బిఎల్‌ఓలు హాజరు -తహసీల్దార్ శ్రీధర్



**మడకశిర,జులై 09,మనంన్యూస్:** భారత ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గంలోని బిఎల్‌ఓలకు మడకశిరలో నిర్వహితున్న శిక్షణ తరగతులలో భాగంగా రెండవ రోజైన బుధవారం గుడిబండ మండలం కు చెందిన బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు గుడిబండ తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ%శీ%లో భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ, ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమములు నిర్వహిస్తున్నవిషయం తెల్పిందేనన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 156-మడకశిర అసెంబ్లీ నియోజకవర్గంలో బ్యాచ్ వారీగా 50 మంది చొప్పున, 5 బ్యాచ్ ల ప్రకారం 156-మడకశిర అసెంబ్లీ నియోజక వర్గ సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు తహసీల్దార్ వారి కార్యాలయంలో మడకశిర నందు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెల్పిం దేనన్నారు.రెండవ రోజైన బుధవారం గుడిబండ మండలం నకు చెందిన బిఎల్‌ఓ లతో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ శ్రీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ డెప్యూటీ తహసీల్దార్ రాం భూపాల్ రెడ్డి,మండలంలోని వి ఆర్‌ఓలు,ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెం ట్ ఎచ్.ఎస్.రామకృష్ణ,బి ఎల్ ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

# తారాస్థాయికి వడ్డీ వ్యాపారుల వేధింపులు



**అనంతపురం బ్యూరో జూలై 9 మనం న్యూస్ :** అనంతపురం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా వడ్డీ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. వారానికి 10 నుంచి 20 రూపాయల వడ్డీలతో బడుగు జీవుల రక్తం తాగుతున్నారు. పది వేల రూపాయలు అప్పు తీసుకున్న వ్యక్తికి వడ్డీ వ్యాపారులు ఒక వారం వడ్డీ ముందుగానే పట్టుకొని 9000 ఇస్తారు. వారానికి అతను తిరిగి పది వేలు చెల్లించాలి, లేదా వెయ్యి రూపాయలు వడ్డీ కట్టాలి. ఈ విధంగా పదివేల రూపాయలు అప్పు తీసుకున్న వ్యక్తి నెలకు 4000 రూపాయలు వడ్డీ కట్టాలి. వడ్డీ చెల్లించని పక్షంలో వడ్డీ వ్యాపారులు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల బెదిరింపులు తాళలేక చాలా మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. అనంతపురం నగరంలో వడ్డీ వ్యాపారులు రోజురోజుకు చెలరేగిపోతున్నారు. వీరిని కట్టడి చేయాల్సిన పోలీసులు వడ్డీ వ్యాపారులకే వత్తాసు పలుకుతున్నారు. వడ్డీ వ్యాపారుల చేతుల్లో దెబ్బలు తిన్న బాధితులు పోలీస్ స్టేషన్లకు వెళితే అక్కడ కూడా న్యాయం జరగడం లేదు. వడ్డీ వ్యాపారులు

అనంతం నగరం అధిక వడ్డీలకు పెట్టింది పేరు. వారానికి నూటికి 10 నుంచి 20 రూపాయల వడ్డీతో జలగల కన్నా హీనంగా మనుషుల రక్తం తాగుతున్న అనంత నగరంలోని వడ్డీ వ్యాపారులను కట్టడి చేయడంలో నగర పోలీసులు ఘోరంగా విఫలమయ్యారు. పోలీస్ స్టేషన్లకు వస్తున్న బాధితులకు న్యాయం చేయాల్సి ఉండగా, వడ్డీ వ్యాపారులకే వత్తాసు పలుకుతున్న తీరు బాధితుల ఆత్మహత్యలకు దారితీస్తోంది. రోడ్డుపై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారు వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల నుంచి బయటపడలేకపోతున్నారు. జిల్లా ఎస్పీకి తమ గోడు విన్నవించుకుందామని పిజిఆర్ ఎస్‌కు వెళితే అక్కడి అర్జీలు తిరిగి స్థానిక పోలీస్ స్టేషన్ లకు వస్తాయి. స్థానికంగా ఫిర్యాదు చేయకుండా, ఎస్పీ కార్యాలయానికి వెళతారా అని ఎస్సైలు, సీఐలు బాధితులపై విరుచుకుపడుతున్నారు. అప్పుల బాధతో జిల్లాలో రోజురోజుకు ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి. సగటున్న నెలలో 20 మంది అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు. అప్పులు ఇచ్చిన వాళ్ళ దాడులతో బస్తీల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

పోలీసులను కూడా లెక్కచేయడం లేదు. అనంత నగరంలో పది రూపాయల వడ్డీలతో అనేక మంది కోట్లకు పడగలెత్తారు. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక జిల్లా వ్యాప్తంగా నిత్యం ఏదో ఒకచోట బాధితులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలతో నగరంలోని పేద వ్యాపారులు బిక్కుబిక్కుమంటు జీవనం గడుపుతున్నారు. బాధితులు ఉన్న తమకు న్యాయం

- అప్పు చెల్లించాలని బాధితులపై వ్యాపారుల భౌతిక దాడులు
- వడ్డీ వ్యాపారులకు పోలీసుల సహకారం
- బస్తీల్లో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న జనం
- పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు
- పత్రికల్లో కథనాలు వెలువడిన స్పందన కరువు
- పి.జి.ఆర్.ఎస్ కి వెళ్లిన బాధితులపై విరుచుకుపడుతున్న ఎస్సైలు, సీఐలు
- రోజు రోజుకు పెరుగుతున్న ఘోరాలు

కావాలని జిల్లా ఎస్పీని ఆశ్రయిస్తే తిరిగి పోలీస్ స్టేషన్లో బాధితులపై ఎస్సైలు, సిఐలు విరుచుకుపడుతున్నారు.

**కాళీ చెక్కులు.. ప్రామిసరీ నోట్లు..**

అనంతనగరంలో వారం వడ్డీకి అప్పులు ఇస్తున్న వడ్డీ వ్యాపారులు ఖాళీ చెక్కులపై అప్పు తీసుకున్న వారితో సంతకాలు చేయించి తీసుకుంటారు. అదేవిధంగా కాళీ ప్రాంసరీ నోట్లపై కూడా సంతకాలు చేయించుకొని తీసుకుంటారు. ఉద్యోగుల వద్ద ఏటీఎం కార్డు, బ్యాంక్ బుక్ తీసుకొని జీతం పడిన వెంటనే వడ్డీ వ్యాపారులు తప్పు తీసుకున్న వారి అకౌంట్ నుంచి ఏటీఎం ద్వారా డబ్బులు డ్రా చేసుకుంటారు. ఈ చెల్లింపులలో జాప్యం జరిగిన, సక్రమంగా చెల్లించకపోయినా బాధితుల ఇళ్ల వద్దకు గుంపులు గుంపులుగా వెళ్లి భౌతిక దాడులకు దిగుతారు. ఈ అవమానాలను భరించలేక బాధితులు పోలీసులను ఆశ్రయిస్తే అక్కడ కూడా న్యాయం జరగడం లేదు. చేసేది ఏమీ లేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపులతో బస్తీలలోనే సామాన్య జనం బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వెలబడుతున్న కూడా పోలీసులు స్పందించని దుస్థితి అనంతనగరంలో చోటు చేసుకుంది. అనంతనగరంలో వడ్డీ వ్యాపారులను కట్టడి చేయాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉంది.

## కాద్రి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి శ్రమిస్తా : ఎమ్మెల్యే



**కదిరిరూరల్,జులై 09 (మనంన్యూస్):** కదిరి పట్టణం ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద ఆగమ శాస్త్రం ద్వార శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం సుందరీకరణకు, భృగతీర్థం (కోనేరు), సుందరీకరణకు చేయవలసిన అభివృద్ధి పనుల పై తీసుకోవలసిన చర్యలపై ఆలయ అర్చకులతో,పురప్రజల పెద్దలతో సమీక్ష సమావేశాన్ని స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాద్రి నరసింహస్వామి ఆలయ ప్రధాన సమస్య అయిన కోనేరు పనులను,మరియు ఇతర ఆలయ సమస్యలపై ప్రతిష్టత్మాకంగా తీసుకుని సుందరికర్ణ ద్వారా కోనేరు (బ్రగతీర్థం) న్ని అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా ఆర్డీఓ వి.వి.ఎస్.శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఎమ్మార్వో మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**కుందుర్పి,జూలై 09,మనం న్యూస్** : వైస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాబుష్యూరిటీ–మోసం గ్యారంటీఅనే కార్యక్రమం నిర్వహణపై కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంసమన్వయకర్త,తలారిరంగయ్య అధ్యక్షుతన, ప్రారంభం అయినది.ఈ కార్యక్రమంలో భవిష్యత్తులో పార్టీ విధి విధానాలు,భవిష్యత్తు కార్యాచరణ గూర్చి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లకు విధి విధానాలు గూర్చి దిశనిర్దేశంచేశారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సి నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు,తిప్పేస్వామి, మండల కన్వినర్ హనుమంతరాయుడు,మండల ఉపాధ్యక్షులు భీమప్ప, ఎంపిపి కమల నాగరాజు, కో ఆప్షన్ మెంబెర్ ముజీ సర్పంచులు మారుతీశ్వరి రామమూర్తి,గౌని ప్రభాకర్,జగన్,హత్తావుల్లా, ఓబన్న,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నేడు గురు పూర్ణిమ

**– వ్యాసుని పూజిస్తే అనుగ్రహిచడం ఖాయం**



**మడకశిర,జులై 09,మనంన్యూస్:** నేడు గురువారం గురు పౌర్ణమి సందర్బంగా ప్రతి ఒక్కరు వ్యాసుని పూజిస్తే అనుగ్రహించడం ఖాయం.ఇందుకు ప్రత్యేక్ష సాక్ష్యం ఈ కథే ఉదాహరణ !సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కింది. పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారు. ఆశ్రమంలోనే ఆయనతోపాటు నివశించేవారు.ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపూర్ణిమ' 'వ్యాసపూర్ణిమ' అని అంటారు. ఈ రోజున గురువులను పూజించి , గౌరవిస్తారు. గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని , వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. 'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః' గురు పౌర్ణమి చాతుర్మాస దీక్ష ప్రారంభ సమయంలో వస్తుంది. యతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకచోట ఉండి జ్ఞానబోధ చేసే సమయమే ఈ చాతుర్మాసం. ఈ కాలంలోని తొలి పౌర్ణమి గురుపౌర్ణమి. అంటే తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను సమీపించి , పూజించి , జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుంది. గురుపూజ శ్రేష్ఠమైంది. దీని వెనుక ఒక విశిష్టత దాగి ఉంది.పురాణాల కథనం ప్రకారం పూర్వం వారణాసిలో బీద బ్రాహ్మణ దంపతులు నివాసం ఉండేవారు. ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి. ఆయన సతీమణి పేరు వేదవతి. ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతన , భక్తి జ్ఞానం కలిగి జీవించే ఈ దంపతులకు సంతానం లేదు. ఎన్ని నోములు నోచి , వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో వారణాసిలో ఉండే వ్యాసభగవానుడు రోజూ మధ్యాహ్న సమయంలో రహస్యంగా గంగానదికి స్నానానికి వస్తూ ఉంటారని తెలుసుకున్న వేదనిధి ఎలాగైనా ఆయన దర్శించుకోవాలని భావించాడు. ఆ రోజు నుంచి వ్యాసుడి కోసం వేయికళ్లతో వెతకడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు భిక్షువు రూపంలో చేతిలో దండం , కమండలం ధరించిన వ్యక్తిని చూసిన వేదనిధి వెంటనే అతడి పాదాలపై పడి నమస్కరించాడు. ఆ భిక్షువు మాత్రం కసురుకున్నా సరే పట్టిన పాదాలను మాత్రం విడవకుండా 'మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాస భగవానులని నేను గ్రహించాను. కాబట్టి మిమ్మల్ని శరణు పొందగోరు చున్నాను' అని అంటాడు. ఆ మాటలకు ఖంగుతిన్న ఆ సన్యాసి గంగానది ఒడ్డున నలుదిశలా చూస్తూ,ఎవరైనా తనను చూస్తున్నారేమోనని పరికించాడు. వెంటనే వేదనిధిని ఆప్యాయంగా పైకిలేపి ఏమి కావాలో కోరుకోమంటారు. రేపు నా తండ్రి పితృకార్యం , దానికి తమరు బ్రాహ్మణార్థమై అతిథిగా మా ఇంటికి తప్పక విచ్చేయాలని వేడుకుంటాడు. వేదనిధి ఆహ్వానాన్ని మన్నించి మహర్షి దీనికి అంగీకరిస్తాడు. దీంతో సంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరంలో జరిగిన వృత్తాంతమంతా వివరించాడు. ఇచ్చిన మాట ప్రకారం మర్నాడు ఉదయమే వారి ఇంటికి విచ్చేసిన వ్యాసభగవానుడిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసి పూజించారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు , పువ్వులను సిద్ధం చేసి , శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహించి , అనంతరం వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేశారు. వారి ఆతిథ్యానికి సంతుష్టుడైన ఆయన వారికి ఏ వరం కావాలో కోరుకోమన్నారు. స్వామి ఎన్ని నోములు ,



వ్రతాలు చేసినా సంతానభాగ్యం మాత్రం లేదని , ఆ వరాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. వారు కోరుకున్న వరాన్ని అనుగ్రహించిన మహర్షి త్వరలోనే తేజోవంతులు ,ఐశ్వర్యవంతులైనపదిమందిపుత్రులుజన్మిస్తారని ఆశీర్వదించాడు. వ్యాసుడి అనుగ్రహంతో వేదనిధి,వేదవతి సంతాన యోగంలభించింది.సుఖసంతోషాలతోజీవిత చరమాంకంలో విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగారు. కాబట్టి వ్యాసపూర్ణిమ రోజున మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు వివరిస్తున్నారు.

**సమాచారం సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్,సీనియర్ జర్నలిస్టు**

## బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ తరపున స్థానిక కెనరా బ్యాంక్ వద్ద నిరసన కార్యక్రమం




**హిందూపురం టౌన్ జూలై 9 మనంన్యూస్ :** ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ పిలుపు మేరకు బుధవారం సార్వత్రిక సమ్మె కారణంగా హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ తరపున స్థానిక కెనరా బ్యాంక్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది.దీంట్లో భాగంగా మన హిందూపూర్ బ్యాంక్ ఎంప్లాయిస్ అందరు పాల్గొని ఆ నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామ్రేడ్ బి ప్రసన్నకుమార్ హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ మరియు బాలకృష్ణ కరూర్ వైశ్య బ్యాంక్ మరియు రంగనాథ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు శశి కుమార్ యూనియన్ బ్యాంక్ తరపున, కన్వీనర్ హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ బి ప్రసన్నకుమార్ మాట్లాడటం జరిగింది.

## జాతీయ అవార్డు గ్రహీత నాగరాజుకు సత్కారం



**ధర్మవరం జూలై 09 మనంన్యూస్ :** చేనేత డిజైన్ కళలో సిద్ధహస్తుడు డిజైనర్ జూజారు నాగరాజు కు జాతీయ అవార్డు లభించడం పట్ల రాష్ట్ర చేనేత నాయకుడు గిర్రాజు నగేష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన డిజైనర్ నాగరాజును సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా గిర్రాజునగేష్‌మాట్లాడుతూడిజైనర్ నాగరాజు కు జాతీయ అవార్డు రావడం ధర్మవరం చేనేత రంగానికి గర్వకారణ మన్నారు. ఈ అవార్డు పట్టు, చేనేత పరిశ్రమకు గొప్ప కీర్తి ని తెస్తుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై డిఎల్ డిఓ సమావేశం

**ప్రభుత్వ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించండి**

**తనకల్లు,జూలై 09 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిఎల్‌డిఓ వెంకటరత్నం అధ్యక్షతన మండల సచివాలయ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో శానిటేషన్, డ్రైనేజీ, నీటి సరఫరా తదితర విషయాలపై వాటి పనితీరుపై సచివాలయ కార్యదర్శులతో అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా గ్రామాల్లో ఆధార్ లేని చిన్న పిల్లలకు ఆధార్ కార్డు సమకూర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, అదేవిధంగా తల్లికి వందనం, డోర్ టు డోర్ కలెక్షన్,పీ ఆర్ 1,ఐవిఆర్ ఎస్, మొదలగు వాటిపై కార్యదర్శులు ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా ఏమైనా సమస్యలు ఉంటే సత్వర పరిష్కారానికి మాకు సూచించి పరిష్కారం దిశగా పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ వెంకటరత్నం, ఎంపీడీవో రామా నాయక్, అన్ని పంచాయతీల గ్రామ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.



## దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో పాల్గొన్న ప్రియా అనుబంధ సంస్థ కార్మికులు....

**- కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు - ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు**





**గోరంట్ల జూలై 9 మనంన్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యల పైన కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం గోరంట్ల మండలంలోని బూదిలి సమీపంలో ఉన్న, కియా అనుబంధ సీట్ల ఫ్యాక్టరీ నందు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ కార్మికులు సమ్మెలో పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించిసమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు కోట్లుగా విభజించి కార్పొరేట్ ప్రైవేట్ కంపెనీలకు మేలు చేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసే పద్ధతుల్లో చట్టాలు చేయడం జరిగిందని రాజ్యాంగబద్ధంగా కార్మిక సంఘాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని కార్మిక చట్టాల రద్దు ఉపసంహరించుకోవాలని అదేవిధంగా అంగన్వాడి, ఆశ, స్కీమ్ వర్కర్ల కనీస వేతనాలతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని ప్రధానమైన డిమాండ్లతో దాదాపు 25 కోట్ల మంది కార్మికులు నిరసనలో పాల్గొనడం జరిగిందన్నారు కార్మికులకు ఏ విధంగా ఉపయోగపడని మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు దాసోహం ఊడిగం చేస్తుందని ఆరాధించారు అదేవిధంగా ఫ్యాక్టరీలో పని చేస్తున్నటువంటి కార్మికులకు కూడా ఏమాత్రం కూడా కార్మిక చట్టాలు అమలు కావడం లేదని కార్మికుల హక్కులకు తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వాలు విపరిస్తున్నాయని ఆరోపించారు రాష్ట్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసి కార్మికులకు అదనంగా రెండు గంటల పని దినం, అదేవిధంగా మహిళల అభిప్రాయం లేకుండా రాత్రి సమయాల్లో కూడా పని చేసుకునే విధంగా జీవోలు జారీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఈ జీవోలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పిలిపిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గోరంట్ల సిపిఐ మండల నాయకులు సుధాకర్, కిష్టప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమణ, కమల్ భాష ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని కలవడానికి కలెక్టర్ అనుమతి నిరాకరణ పై దళిత ప్రజా సంఘాలు నిరసన

**కొత్తచెరువు జూలై 9 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా కొత్తచెరువుకి పర్యటనకు విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఆర్టిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ అందించాలని ఎస్సీ ఎస్టీ మరియు దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడానికి అనుమతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా కలెక్టర్ స్పందించకుండా ఉండడంతో కొత్తచెరువులోని అంబేద్కర్ విగ్రహం ముందు అంబేద్కర్‌కి పూలమాలలు వేసి ఆర్డిటి సంస్థకు కాపాడండి అని నినాదాలు చేస్తూ అదే విధంగాకలెక్టర్ ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇవ్వడానికి అడ్డుకుంటు న్నారని నినాదం చేస్తూ మోకాళ్లపై ఎస్సీ ఎస్టీ దళిత,ప్రజా సంఘాల నాయకులు నిరసనవ్యక్తంచేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కలవటానికి అనుమతి కలెక్టర్ కల్పించకపోతే ఆర్డిటి సంస్థ లబ్ధిదారులకు వేల సంఖ్యలో



కొత్తచెరువుకు తరలించి నిరసన వ్యక్తం చేస్తామని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు సాకే హరి, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు ఊటుకూరు నాగరాజు, దళిత సమాఖ్య నాయకులు నారాయణ, మూర్తి గోపాలకృష్ణ, శశి పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పుట్టపర్తి జూలై 9 మనం న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పలు కుటుంబాలను బుధవారం పరామర్శించారు. పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి, కురవ నంజుండప్ప మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీడిపల్లి నరసింహులు మృతి చెందిన విషయం తెలుసుకొనివారికుటుంబసభ్యులను పరా మర్శించి వారికి అన్ని విధాల ఆదుకుంటామని అధైర్య పడ రాదని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనా రోగ్యంతో బాధపడుతున్న వడ్డీ మధు ను పరా



మర్శించి ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయ కుడు సోమశేఖర్ తండ్రి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బత్తలపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నారాయణరెడ్డి, జయరాం నాయక్ భార్య సాయి లీల బాయ్ లను పరామర్శించారు. అనంతరం పెడపల్లి ఎస్సీ కాలనీలో రామచంద్ర, షేక్ మొహమ్మద్ బాషా భార్య హసీనా ,షేక్ బుడ్డు షాబ్, ప్రసాద్ కుమార్తె ధరణి లను పరామర్శించి, అధైర్యపడరాదని ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం గంగిరెడ్డిపల్లి గంగాధర్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీపీ ఏవి రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, ఈశ్వరయ్య, గంగిరెడ్డిపల్లి సర్పంచ్, మాజీ మండల కన్వీనర్ గంగాధర్, తిరుపాల్ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు సతీష్ రెడ్డి, పుట్టపర్తి టౌన్ కన్వీనర్ రవి నాయక్, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొన్న మండల కార్మిక సంఘ నాయకులు

**బస్టాండ్ కూడలిలో మానవ హారం ఏర్పాటు చేసిన కార్మిక సంఘ నాయకులు**

**తనకల్లు,జూన్ 09 మనంన్యూస్ :** సమ్మెలో భాగంగా తనకల్లు మండలంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు బుధవారం ర్యాలీ నిర్వహించి,మానవహారంగా ఏర్పడి కార్మికులు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వంటేద్దు వేమన్న రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ సిపిఎంమండలకార్యదర్శి ఎం శివన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని,తమన్యాయమైనడిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ భాగ్యమ్మ,ఆశ యూనియన్ కళావతి ఉమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం శ్రీనివాసులు, వెంకటేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్వీ రమణ,వివి రమణ, నాగేంద్ర,చలపతి, భవన నిర్మాణ కార్మిక సంఘం డి శ్రీనివాసులు రమణ పంచాయతీ కార్మికుల సంఘం రమణ,అంజి డ్రైవర్ యూనియన్ అంజి, నాగేంద్ర పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశంలో రగడపై రెండు వర్గీయులపై కేసు నమోదు



**కొత్తచెరువు జులై 9 మనంన్యూస్ :** రస్తాపై కొందరు రెండు వర్గాల వ్యక్తులుబహిరంగప్రదేశంలోఅసభ్యపదజాలంతో కొట్లాడుకుంటూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న రెండు వర్గాల వ్యక్తులపై కేసు నమోదు చేసిన ట్లు స్థానిక ఎస్సై మారుతి శంకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కొత్త చెరువు మండలంలోని బండ్లపల్లి గ్రామం నందు పీర్ల పండుగ సందర్భంగా సమీప గ్రామమైన నారాయణపురం గ్రామం మధ్యలో బండ్లపల్లి వెళ్లే రస్తాపై కొందరు వ్యక్తులు రెండు గ్రూపులుగా ఏర్పడి బహిరంగ ప్రదేశంలో అసభ్య పదజాలతో తిట్టుకుంటూ రగడ చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న తెలుసుకొని ముందు చర్య నిమిత్తం ఒక వర్గానికి చెందినవారు బోయ రామాంజనేయులు, బి రాకేష్ మహేష్, బి నారాయణస్వామి, సూరప్ప, కిషోర్ ల పై మరియు మరొక వర్గమైన కేసులప్ప గారి భాస్కర్ నాయుడు, కె. నారాయణస్వామి, కే.బాబు ప్రసాద్, బాలకృష్ణ,శేఖర్ లపై రెండు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మారుతి శంకర్ తెలిపారు.

# పాలసముద్రం సింగిల్ విండో చైర్మన్‌గా బెల్లాల చెరువు చంద్ర ఎన్నిక

- సింగిల్ విండో చైర్మన్గాఎన్నికైన బెల్లాల చెరువు చంద్రకు ఘనంగా సన్మానం



**గోరంట్ల జూలై 9 మనంన్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పాలసముద్రం సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన బెల్లాల చెరువు గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు (జయచంద్ర) చంద్ర ఎన్నికయ్యారు. సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం బెల్లాల చెరువు చంద్ర ను సింగల్ విండో చైర్మన్ గా నియమించడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేస్తూ... ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్ర స్వగృహంలో ఘనంగా పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవరకొండ మునిస్వామి, మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్ టైలర్ లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.

# గడే లక్ష్మీదేవమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

**శెట్టూరు జులై 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని అనుంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సురేంద్రబాబు తల్లి గడే లక్ష్మీదేవమ్మ బుధవారం పరమ పదించారు .విషయం తెలుసుకున్న టీడీపీ కన్వీనర్ టీఆర్. తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్ ఎంపీటీసీ జియల్.నింగప్పలు మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులుమాట్లాడుతూ మీ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని అప్పుడు అధైర్య పడొద్దని పార్టీ అండదండలు కూడా మీ కుటుంభానికి ఉంటాయని ఆకుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో అనుంపల్లి టీడీపీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల్లో ఆనందం కనిపిస్తోంది

- జగన్ పాలనలో ఒక విద్యార్థి కే అమ్మఒడి డబ్బులు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- చంద్రబాబు పాలనలో ఇంట్లో చదివే విద్యార్థులందరికీ తల్లికి వందనం డబ్బులు జమ చేశాం



**పుట్టపర్తి జులై 09 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలు తల్లి ఖాతాలో జమ చేశామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి లో ఇంటింటికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వెల్లడించారు. ఎనుములపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, జగన్ పాలనలో ఇంట్లో చదివే ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి పథకం ద్వారా డబ్బులు ఇచ్చారని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు చొప్పున వారి తల్లి ఖాతాలో డబ్బులు జమ చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాదిలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేసిందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రిచంద్రబాబు నాయుడుఅధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన 90% హామీలను నెరవేర్చామని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని తెలిపారు .ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. జగన్ హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో 50 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గురువారం విచ్చేస్తున్నారని వారికి ఘనంగా స్వాగతం పలికేందుకు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అమగొండ పాళ్యం లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,వైసీపీ నుంచి 25 కుటుంబాలు టీడీపీలోకి చేరిక ,టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మండలం అమ గొండ పాల్యం పంచాయతీలో ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలోచేసినసంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు ద్వారా వెల్లడించారు. అమగొండ పాళ్యం పంచాయతీకి బుధవారం విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలు వాయిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పాలన సాగుతోందని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 90 శాతం హామీలను నెరవేర్చిందని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేదల సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే ప్రజలకు వెల్లడించారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని





జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైసిపి నుంచి 25 కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో తెదేపా కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన వారిలో యానాది శ్రీనివాసులు, జరిపోతుల నరసింహుడు ఆవులపల్లి నరసింహుడు మహేష్ నిమ్మలపల్లి మల్లికార్జున గంగాధరమ్మ వరలక్ష్మి గణేష్ గంగాద్రి జయరాం రామ్ లక్ష్మమ్మ రాఘవయ్య చినరాయుడు హారిక చంద్రకళ శ్రీనివాసులతోపాటు పలువురు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో టిడిపి కండువా వేసుకొని పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలోకి చేరినట్లు వారి పేర్కొన్నారు. అంతకుముందు ఆమ గొండ పాలెం నగర వనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నగరవణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు నర్సరీలను పరిశీలించి గ్రామస్తులను అభినందించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో విద్యార్థులు ఉద్యోగస్తులు ప్రజలు అమగొండ పాలెం చిల్డ్రన్స్ పార్కును సందర్శించి ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే బాల సింధూర రెడ్డి ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల కన్వీనర్ కొండూరు విజయ్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి ,ఆదినారాయణ రెడ్డి , కృష్ణ, బాబు , సర్పంచ్ శ్రీనివాసులు ,గంగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాకే శ్రీనివాసులు వెంకటరెడ్డి లక్ష్మీనారాయణ వెంకటరమణ చెన్నకేశవులు రమేష్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**గుత్తి రూరల్ జులై 09 మనం న్యూస్ :** గుత్తిలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కార్మికుల సంఘం,సిఐటియు మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో గుత్తి గాంధీ సర్కిల్ నుండి రాజు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సర్కిల్ నందు మానవహారం సభ నిర్వహించడం జరిగింది. కేంద్రంలో కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకి 26,000 చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులను స్కీం వర్కర్ ని రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలి జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపి వేయాలని, ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఇతర డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిర్మల,రైతు సంఘం నాయకులురామ కృష్ణ,మహిళా సంఘం నాయకులు రేవతి,కవిత, కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులరమేష్,డివైఎఫ్ఐనాయకులు అశోక్,అలీ, చందు, మున్సిపాలిటీ నాయకులు అధ్యక్షులు సూర్యనారాయణ,కార్యదర్శి రామాంజి, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ సంఘం రాజు,అంగన్వాడి కార్యకర్తలుశోభ, నాగరత్న, పార్వతి,ఆశ కార్మికులు రోజ, విజయలక్ష్మి, జడ్ వీరారెడ్డి కాలనీవాసులు, బిసి కాలనీ కాలనీవాసులు పాల్గొన్నారు.

# పండ్లతోట్లపెంపకం తోనే ఆర్థికాభివృద్ధి : ఏపీవో మంజునాథ్ సూచన

**అగళి,జూలై 09 మన న్యూస్ :** రైతులు విరివిగా పండ్లతోటల పెంపకంతోనే ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని ఏపీవో మంజునాథ్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఏపీఓ మంజునాథ్ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకం పై టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఉపాది హామీ పథకం కింద చేపడుతున్న (హార్టికల్చర్) పండ్లతోటల పెంపకంపై రైతులు దృష్టి సారించి ఆర్థికంగా ఎదిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి మూడు సంవత్సరాలపాటు పోషణకు ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. గుంతలు తవ్వకం మొదలు మొక్కలను ఎలా నాటాలి వాటిని ఎలా సంరక్షించుకోవాలి తదితర అంశాలపై క్షేత్రస్థాయి సహాయకులకు పూర్తిగా వివరించారు. 2025 ౦ 2026 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం పండ్ల తోట పెంపకానికి మండలానికి 220 ఎకరాలు కేటాయించగా అందులో 203 ఎకరాలు మంజూరు అయిందని నూట ఎనభై



మూడుమందిరైతులుపెంపకానికిమొగ్గుచూపారన్నారు. ఇప్పటివరకు మంగళ వారానికి90 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటల పెంపకానికి ముం దుకొచ్చి చేశారన్నారు. మిగిలిన 113 ఎకరాలు ఈ నెలలోపు పూర్తి చేయించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మంజునాథ్,టెక్నికల్ అసిస్టెంట్లు ఈరప్ప, దేవగిరి, రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు రంగనాథ్, దేవరాజు, మంజునాథ్, శివరాజ్, జగన్నాథ్, మధూడి హనుమంతు, బల్లి లింగప్ప, కృష్ణా నాయక్, హనుమంతరాయప్ప, మధుసూదన్, జగదీష్, పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మికులు



**సింగనమల జులై 9 మనం న్యూస్** : శింగనమల మండల కేంద్రంలో. బస్టాండ్ నుంచి తాహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించారు అనంతరం మానవహారంగా మోకాళ్లపై నిరసన తెలియజేస్తూ సార్వత్రిక సమ్మె జయప్రదంచేశారుఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ ప్రాజెక్ట్ లీడర్ రమణమ్మ భారతీ ప్రమీల మాట్లాడుతూ మనదేశంలోని పెట్టుబడిదారులు ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మికులు వ్యతిరేకంగా లేబర్ కోర్సును తెచ్చింది వీటిని రద్దు చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్లతో పరిష్కారానికి మే 9న సమ్మె చేయాలని కార్మిక సంఘాల ఉద్యోగ సంఘాలు పిలుపుని పిలుపునిచ్చే సమ్మెలో కార్మికులకు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొంటూ 4 లేబర్ కోర్టుల్లో వెంటనే రద్దు చేయాలని అంగన్వాడి. ఆశ.వివో ఏ మధ్యాహ్న భోజన స్కీము వర్కర్లు పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కార్మికులకు కనీస వేతనం 26,000 అమలుచేయాలి.. గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు పోస్ట్ శాంక్షన్ చేయాలి.. వివిధ స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్లకు సంక్షేమ పథకాల అమలు చేయాలి.. అంగన్వాడి వర్కర్లకు మానసిక ఒత్తిడిని గురి చేసే యాప్లను రద్దు చేయాలి. అంగన్వాడి వర్కర్ల కు తల్లి వందనం పథకము అమలు ఏ విధంగా చూడాలి. స్మార్ట్ మీటర్లను బిగింపు ఆపాలి పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలి.. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. నగదు బదిలీ పేరుతో రేషన్ బియ్యానికి దూరం చేయవద్దు నూతన విద్యా విధానం పేరుతో వీధి బడికి దూరం చేయొద్దు ప్రైవేట్ కి అప్పు చెప్పవద్దు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి.ఉపాధిహామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కనిపిస్తూ రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు 10 వారాల నుంచి 12 వారాలకు ఉన్నాయివెంటనేకూలీలుఖాతాలకుజమ చేయాలి ఉపాయా మీ కూలీలందరికీ కనీస సౌకర్యాలు కల్పిస్తూ ఉపాదాన్ని కూలీలకు పనిముట్లు గడ్డపార గుణపం,గంప మెడికల్ బాక్స్ పట్టలేదు వెంటనే ఇవ్వాలి. హమాలీలకు సంక్షేమబోర్డుఏర్పాటుచేయాలని,హ మాలి సమస్యలు వెంటనే పరిష్కరించాలి, ఆటో ట్రాన్స్పోర్ట్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు దక్షిణ సవరించాలి. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలను తక్షణ ఉపసంహరించుకోవాలి. ఈపీఎఫ్కనీసపెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలి. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి అన్నదాత సుఖీభవ20 వేల రూపాయలు రైతులు ఖాతాలకు వెంటనే జమ చేయాలి విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీక నాపాలి ప్రభుత్వ గనులను కేటాయించాలి బిల్డింగ్ కార్మికులకు సంక్షేమం నిధి తిరిగి జమ చేయాలి పాల్గొన్నవారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల మండల కార్యదర్శిసుంకన్నసిఐటియుమండల బాధ్యులు రామాంజనేయులు అంగన్వాడి సెక్టార్ లీడర్లు భారతి ప్రమీల రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులుకొండారెడ్డి.వెంకటచలిమిలక్ష్మీనారాయణ ఆంజనేయులు కుళ్లాయి స్వామిమునెప్పవెంకట్రాముడుహమాలీలుగంపయ్యకులప్ప రాజు తిరుపతయ్య నాగరాజు శివ నాగరాజు నాగేష్ లక్ష్మన్న లక్ష్మీనారాయణ అంగనవాడి టీచర్లు అమాలీలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆశాల డిమాండ్లు నెరవేర్చాలి

**అగళి,జులై 09 మనం న్యూస్:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అగళి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణం అంబేద్కర్ సర్కిల్ నందు అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,8 గంటల పని విధానం కొనసాగించాలి, అంగనవాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలి.వేసవి సెలవులు ఇవ్వాలి. బాల సంజీవని యాప్ లో మార్పులు చేయాలి.ఐసిడిఎస్ బడ్జెట్టుపెంచాలి. అంగన్వాడి ఆశా కార్యకర్తలను రెగ్యులర్ చేయాలి, ఈఎస్ఐ పరిధిలోకితీసుకురావాలని,తదితరవాటిపైప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరంపురవీధులగుండార్యాలీగామండల తహసిల్దార్ కార్యాల యానికివెళ్లి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు ఆశా కార్యకర్తలు వున్నారు.



# ధర్మవరంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజుల పాటు పాదయాత్ర

- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజాసేవకు ఏడాది..పదవి కాదు.. బాధ్యత ముఖ్యమని గుర్తు చేసే పాదయాత్ర.. నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



**ధర్మవరం జులై 09 మనం న్యూస్:** ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజుల పాదయాత్ర చేయనున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. 2024 జూన్ 4న ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో సత్యకుమార్ యాదవ్ ఘన విజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. సత్యకుమార్ యాదవ్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా, మంత్రి ప్రజల మధ్య నడుస్తూ, ప్రతి గుండెను తడుతూ, ప్రతి సమస్యను వింటూ మూడు రోజుల పాదయాత్ర నిర్వహించబోతున్నారని ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ పాదయాత్ర శుక్రవారం ఉదయం 7 గంటలకు తిక్కస్వామి నగర్ లోని శివాలయం వద్ద ప్రారంభం కాగలదన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు పట్టణంలోని పలు వార్డుల్లో మంత్రి స్వయంగా పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి, వారి అభిప్రాయాలను స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులు, రాబోయే ప్రణాళికలపై ప్రజలకు తెలియజేస్తారన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడమే పాదయాత్ర లక్ష్యమని హరీష్ కుమార్ చెప్పారు. పట్టణం లోని 6వ వార్డు, 7వ వార్డు పరిధిలోని శివా నగర్ పబ్లిక్ హెల్త్ సెంటర్, కదిరి రైల్వే గేటు, 17వ వార్డులోని సంజయ్ నగర్, 18వ వార్డులోని గాంధీ నగర్ (రాఘవేంద్ర స్వామి ఆలయం),19వ వార్డులోని ఇందిరానగర్, 20వ వార్డులోని పిఆర్టి వీధి,22వవార్డులోని సాయి నగర్ (పోలీస్ స్టేషన్), 21వ వార్డులోని సిద్దయ్య గుట్ట,24వ వార్డులోని జోగోనికుంట, 36వ వార్డులోని లక్ష్మీనగర్ (అండర్ పాసేజ్),38వ వార్డులోని కొత్తపేట, 39వ వార్డులోని రాంనగర్,37వ వార్డులోని టీచర్స్ కాలనీ (వెంకటేశ్వర స్వామి ఆలయం),35వ వార్డులోని బాలాజీ నగర్, 34వ వార్డులోని రాజేంద్ర నగర్,8వ వార్డులోని కేశవనగర్, 9వ వార్డులోని లింగసెట్టి పాలెం,8వ వార్డులోని బోయవీధి తదితర ప్రాంతాల్లో పాదయాత్ర జరుగుతుంద న్నారు..ధర్మవరం అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమైందన్న విశ్వాసంతో ప్రతి వీధిని, ప్రతి ఇంటిని తన సొంతంగా భావిస్తూమంత్రిప్రజలనుప్రత్యక్షంగా కలుసుకోనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నా మన్నారు., ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియ జేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని హరీష్ బాబు కోరారు.

# గ్యాస్ సిలిండర్ పేలి బంకు దగ్ధం.. పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని

విచారణ చేయాలని డీఎస్పీని ఆదేశించి, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



**శెట్టూరు జులై 09 మనంన్యూస్ :** మండలపరిధిలోని యాటకల్లు గ్రామానికి చెందిన జంగం రత్నమ్మ గత25సంవత్సరాలుగా హొటల్ అంగడి అందులోనే జీవనం చేస్తుందేది అయితే బంక్ హొటల్ మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో సిలిండర్ పేలి దగ్ధమైయాయి విషయం తెలుసుకుని కాలిపోయిన బంకును పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు. డీఎస్పీ రవిబాబు కు ఫోన్ చేసి జరిగిన ఘటనపై ఆర్డీఓ వసంత్ బాబు కలసి విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అక్కడే ఎమ్మెల్యే అమిలినేని 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూజరిగినసంఘటనను గుర్చి బదపడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి వచ్చే సాయం ఏదైనా ఉంటే ముందుండి సాయం అందిస్తామన్నారు. అనంతరం ఆర్డఓ వసంత బాబు డీఎస్పీ రవిబాబు తహసిల్దార్ ఈశ్వరమ్మ యస్ ఐ. రాంభూపాల్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకొంటామన్నారు.ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులు పిర్యాదు చేసారని పోలీసులు తెలిపారు.



# కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి



**ఓడి చెరువు,జులై 09,మనం న్యూస్:** కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలి నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ప్రకార్డులతో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా, సిఐటియు, మండల నాయకులు, వివి రమణ, సిఐటియు మండల కన్వీనర్ కుల్లాయప్ప, మాట్లాడుతూ, లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కార్మికులకు,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు, గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని, కర్మికులకు, రిటైర్మెంట్, బెనిఫిట్, సౌకర్యం కల్పించాలని, కార్మికులను, పర్మనెంట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందామని, లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు, పోరాటం చేస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో, రైతు సంఘం, నాయకులు, రామిరెడ్డి, అంగన్వాడి,ప్రాజెక్ట్ ఉపాధ్యక్షురాలు, ఆశీర్వాదమ్మ, సెక్టార్ లీడర్లు, మణిమాల, ఆదిలక్ష్మి,వరలక్ష్మి,విమలమ్మ,సునీతాబాయి,పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు,అంజినప్ప, నిర్మల, నాగమ్మ, రమణమ్మ, లక్ష్మీనరసమ్మ, సుగుణమ్మ, సాలెమ్మ, శ్రావణి,, సుందరయ్య కాలనీ వాసులు, కాంతమ్మ, అంజి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు,

# తెలుగు హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వైయస్సార్

రక్తదానంతో జయంతి ఆవిర్భావం

**గుత్తి రూరల్ జులై 09 మనంన్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదర్శంగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని బుధవారం గుంతకల్లు పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ లో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "వైయస్సార్ తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి పథకాలు పేదల ఆరోగ్యాన్ని, విద్యను మెరుగుపరిచాయి" అని తెలిపారు.రైతులకు రుణ మాఫీ, తాకట్టులో ఉన్న బంగారం మీద రుణాన్ని మాఫీ చేయడం వంటి నిర్ణయాలు ఆయన్ను ప్రజల మనస్సుల్లో అమరుడిగా నిలిపాయనివారు గుర్తు చేశారు. రాయలసీమ రైతుల కోసం హంద్రీనీవా ప్రాజెక్టు సహా అనేక జలయజ్ఞ ప్రాజెక్టులను అభివృద్ధి చేసిన వైయస్సార్ మరణానంతరం కూడా తన పథకాల రూపంలో ప్రజల్లో జీవించి ఉంటారని వారు కొనియాడారు. వైఎస్సార్సీపీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఖలీల్, ఐటీ విభాగం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్తీ కల్లు,ఇతర రాష్ట్రాల మద్యం స్వాధీనం

ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు



**హిందూపురం జులై 09 (మనంన్యూస్) :** రాజా శ్రీ. పి. నాగమద్దయ్య, డిప్యూటీ కమీషనర్, అనంతపురం వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్, హిందూపూర్ స్టేషన్ పరిధిలో,మేలాపురం క్రాస్ నందు దాసరి భరత్ కుమార్ అను వ్యక్తి నుండి బెంగుళూరు విస్కీ (180 ) 60 మద్యం బాటిల్స్ ను కలిగి ఉండగాను, లేపాక్షి మండలం నందు గంగప్ప నుండి 06 లీటర్ల కల్తీ కల్లు సొంతంగా తయారు చేసి అమ్ముతుండగాను,చంద్ర శేఖర్ అను వ్యక్తి వద్ద 10 మద్యంబాటిల్స్‌కలిగిఉండగా ముగ్గురు వ్యక్తుల మీద మూడు కేసులు నమోదు చేసి రిమాండకు పంపడమైనది.కల్తీ కల్లు కలిగి ఉన్నా,అమ్మినా, తయారు చేసిన కఠిన చర్యలు తీసుకోబడునని, అలాగే బెల్టు దుకాణలకు మద్యం సరఫరా చేయరాదని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం నందు ఎస్ఐలు పృథ్వి,ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ,వెంకటేష్, రమణ,సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉష్మాన్ మరియు విశాలాక్షి తదితరులు పాల్గొనడమైనది.

## సీఎం చంద్రబాబు సాఫ్ట్‌గా ఉండటం వల్లనే వైసీపీ వారు రెచ్చిపోతున్నారు

**అనంతపురం జులై 09 మనంన్యూస్ ప్రతినిధి :** ఒక మహిళా ఎమ్మెల్యే గురించి కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని,వైసీపీ మాజీ ఎమ్మెల్యే తీరుపై అనంతపురం టీ.డి.పి. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని నారాయణపురంపంచాయతీలోజరిగినసుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఆయనఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అక్టోబర్ 2 నాటికితాము డంపింగ్ యార్డ్ ను తరలిస్తామన్నారు. రు.750కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతామన్నారు. రు.80కోట్లతో నడిమి వంక, మరుకవంకప్రొటెక్షన్‌వాల్స్ నిర్మిస్తామన్నారు.పీఏబిఆర్ నీటిని నారాయణపురం గ్రామానికి తీసుకొస్తామన్నారు. రు.6కోట్లతో సీసీ రోడ్లు వేశామని,మరో రెండుకోట్లతోరోడ్లనిర్మాణాలుచేపట్టామన్నారు.వచ్చే 10ఏళ్లలో ఏపీని నెంబర్-1గా మారుస్తామన్నారు.మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామ న్నారు. కేవలంతమనాయకుడు సాఫ్ట్ కార్నర్ కావడం వలనే వైసిపి వారు రెచ్చిపోతు న్నారన్నారు.తమపార్టీనాయకుడుకక్షలుకార్పణ్యాలకువెళ్లవద్దని చెబుతున్నార న్నారు.తమకుచీమునెత్తురు ఉందని, ఒకసారి తమ పార్టీ అధినేత అనుమతిస్తే పరిస్థితిమరోలాఉంటుందన్నారు.జగన్ ఎలా ప్రవర్తిస్తాడో ఆపార్టీ వాళ్లు కూడా అలానే ఉంటున్నారన్నారు.వారి తీరు మారకపోతే ప్రజలతో పాటు తాము కూడా బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.

## ధర్మవరం ప్రాజెక్టు అంగన్వాడి కమిటీ రద్దు

**ధర్మవరం జులై 09 మనంన్యూస్ :** ధర్మవరం ప్రాజెక్ట్ అంగన్వాడి కమిటీని రద్దు చేశారు. బుధవారం పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాల యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏ.పీ.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో. కన్వీనర్ అయుబ్ ఖాన్ లు మాట్లాడుతూ ధర్మవరం ప్రాజెక్టు అంగన్వాడి కమిటీని కొన్ని అనివార్య కారణాలతో రద్దు చేయడం జరిగిందన్నారు. సిఐటియు జిల్లాకమిటీ స్థానిక కమిటీ నాయకులు చర్చించి రద్దుకు నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న అధ్యక్ష కార్యదర్శులు, సెక్టార్ లీడర్లతో పాటు పూర్తి కమిటీని రద్దు చేస్తున్నామన్నారు. అదేవిధంగా త్వరలో నూతన ప్రాజెక్టు కమిటీని సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు ఎల్.ఆదినారాయణ, హైదర్ వలీ, డి,చంద్రకళ, గంగరత్న, గోవిందమ్మ , వేదవతి, అరుణ, యాదవవీధి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.




## సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికుల భారీ ర్యాలీ




**ధర్మవరం జులై 09 మనంన్యూస్ :** దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ధర్మవరంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు, స్కీం వర్కర్లు, విద్యార్థి సంఘాలు, చేనేత కార్మికులు, తదితరులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించిన తదుపరి ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు.సిఐటియు కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభలో సిఐటియు మండల కన్వీనర్ జే.వి. రమణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, ఏ.పీ. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. హెచ్. భాష ,సిఐటియు మండల కో కన్వీనర్ టి,అయూబ్ ఖాన్, డి.చంద్రకళ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి, పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్రలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయదాన్ని ఆపాలన్నారు. ముఖ్యంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎల్ఐసి, బ్యాంకింగ్ ప్రైవేటికరణ మానుకోవాలన్నారు. అదేవిధంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వర్తింప చేయాలన్నారు. సత్యసాయి జిల్లా వాటర్ వర్క్స్ వారికి పెండింగ్ వేతనాలను చెల్లించాలన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, వర్తింప చేయాలన్నారు. అంగన్వాడి వర్కర్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు ఒక యాప్ పర్మనెంట్ చేయాలని ,కార్మికులకు ఫేస్ యాప్ రద్దు చేయాలన్నారు. రైతులుపండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. గిట్టుబాటు ధర విషయంలో చట్టం చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. 600 రూపాయలు కూలి ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించిప్రభుత్వానికి నిరసన తెలపడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దు చేసే వరకు సిఐటియు ఇతర ప్రజాసంఘాలఆధ్వర్యంలోఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు..కార్యక్రమంలో నాయకులుబొగ్గు నాగరాజు, జయ, అనిల్, బాబు, ఈశ్వరయ్య, నరేష్, ఖాదర్ బాషా, హరి, అరుణ, వేదవతి ,గంగా రత్న, చిట్టెమ్మ ,యాదవ్ వీధి సరస్వతి ,చౌడమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణను నిరసించిన కార్మికలోకం

అనంతలో సార్వత్రిక సమ్మె విజయవంతం




**అనంతపురం జులై 09 మనంన్యూస్‌ప్రతినిధి :** ఎన్డీయే ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఏఐటియుసి, సిఐటియు, ఐ.ఎఫ్.టి.యు, వై.ఎస్.ఆర్.టి.యుల ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మె జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. బుధవారం స్థానిక కృష్ణ కళామందిర్ నుండి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మున్సిపల్ ఆఫీసుకు చేరుకొని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగాప్రైవేటీకరణ ఆపాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని ప్రధాని మోదీ మన చట్టాలను రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలన్నారు. దేశ వ్యాప్తంగాఅనేకకార్మికసంఘాలఐక్యవేదిక నాయకత్వంలో సమ్మె చేసిందన్నారు. ఇప్ప టికైనా కేంద్ర ప్రభుత్వం దిగి రావాలన్నారు. మోదీ విధానాలు తన అనుచరుల వర్గాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 10 గంటల పనిని ప్రవేశ పెట్టిం దన్నారు.రాత్రిళ్ళు కూడా మహిళలు పనిచేయాలని నిర్ణయించిం దన్నారు. చంద్రబాబుకు కార్పొరేట్ శక్తులు తప్ప కార్మికులు గుర్తుకు రావడం లేదని ఆయన ఆరోపించారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ దేశానికి రైతే రాజు అనడమే కానీ మోదీ రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో విఫలం అయ్యారన్నారు.రైతులకు సంక్షేమ పథకాలు లేకుండ చేయడం సిగ్గు చేటన్నారు. మోదీ ప్రభుత్వాన్ని సాగనంపే వరకు ఇలాంటి సమ్మెలు చేయడానికి రైతాంగము సిద్దంగా వుండాలని మల్లికార్జున పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శినాగేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొట్టిన 29 మంది కార్పొరేట్ దొంగలలో 28 మంది గుజరాత్ నుంచి వచ్చిన వారేనని వారంతా మోడీకి దత్తపుత్రు లేననిఅన్నారు.ఏఐటియుసిజిల్లాఅధ్యక్షులుఎస్.రాజేష్ గౌడ్ మాట్లాడు తూ మోడీ, అమిత్ షాలు కార్మిక చట్టాలను రద్దు చేసిన దేశద్రోహులన్నారు. సమ్మె హక్కు అనేక త్యాగాల ఫలితంగా వచ్చిందని గుర్తు చేశారు. స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని దేశంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నా యన్నారు.ప్రధాని మోదీ అప్రజాస్వామిక విధానాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయనకార్మికులకుపిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్సులు చిరంజీవి, వి. కృష్ణుడు, నాయకులు దుర్గాప్రసాదు, శివకుమార్, రాజు, సిఐటియు నాయకులు గోపాల్, ముత్తుజా వెంకటనారాయణ, రామ్ రెడ్డి , వైఎస్ఆర్.టి.యు జిల్లా కార్యదర్శి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్

**సింగనమల జూలై 9 మనంన్యూస్ :** తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ ప్రోగ్రాం జరగినది ఈ కార్యక్ర మంలో దాదాపు గర్భిణీ స్త్రీలు 73 మంది వచ్చారు, వీరందరికి తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ వైద్య పరీక్షలు, మరియు రక్త పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ మూడో నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ వేయించుకొని, ప్రతినెల క్రమము తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, మరియు రక్త పరీక్షలు, మరియు ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ కూడాఉపయోగించుకొనవలెననితెలియజేయడమైనది, పోషకాహార ము రక్తహీనత గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి గర్భిణీ స్త్రీ ఖచ్చితముగా ఐరన్ మాత్రలువాడాలని,అంగన్వాడిసెంటర్లోఉచితంగాఅందించేటువంటి పోషకాహా రము తీసుకొనవలెను, ఈ జాగ్రత్తలన్నీ పాటి స్తూ, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని, తెలియజేశారు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణి స్త్రీల అందరికీ ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు,వచ్చినటువంటి గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ ఆదేశాల మేరకు తరిమెల తెదేపా నాయకుడు దండు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంచి పోషకాలు కలిగినటువంటి ఆహారాన్ని అందజేశారు మెడికల్ ఆఫీసర్



శంకర్ నాయక్ అడిగినటువంటి వెంటనే ఈ కార్యక్రమాన్ని ఒప్పుకొని ఏర్పాటు చేసినందుకు దండు విజయ్ కుమార్ కు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ విధంగానెలకుఒకసారిఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్నము భోజనం అందించుటకు దాతలు ముందుకు రావాలని కోరడమైనది , ఈ కార్యక్రమంలొ డాక్టర్ శంకర్ నాయక్, గ్రేసీ లలిత, సూపర్వైజర్ నాగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ తిప్పేస్వామి, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవిడర, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.